నేటి నిజం

తెలుగు దినపత్రిక

website2:www.netinijam.com2 ఎడిటర్: బైస దేవదాస్: సెల్:9000065433 E-mail : netinijam93@gmail.com

హైదరాబాద్ శనివారం 17-2-2024 NETI NIZAM Telugu Daily, RNI No.52865/93· Postal No. HQ/SD/258/2024-2026 సంపుటి:30 సంచిక:156 పేజీలు:6 వెల: రూ.1/-

చురక

ఎన్నికల బాండ్లల్లో
ఎగిసిపడే అవినీతి
పార్టీలకు ఆశ్రిత
పెట్టుబడే వాటి ఖ్యాతి.
చెల్లదంటూ కోర్టుతీర్పు
చెంపదెబ్బ సర్కారుకు
కార్పోరేట్ల అక్రమాలు
కాపాడే పనితీరుకు

–వేల్పుల నారాయణ
9440433475

అలీపూర్ అగ్నిప్రమాద మృతుల కుటుంబాలకు రూ.10 లక్షల చొప్పున ఎక్స్‌గ్రేషియా

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 16:దేశ రాజధాని ఢిల్లీలోని అలీపూర్‌లో చోటుచేసుకున్న అగ్నిప్రమాదంలో మృతిచెందిన వారి కుటుంబాలకు సీఎం అర్వింద్ కేజ్రివాల్ రూ.10 లక్షల చొప్పున ఎక్స్‌గ్రేషియా ప్రకటించారు. అదేవిధంగా తీవ్రంగా గాయపడిన వారికి రూ.2 లక్షల చొప్పున, స్వల్పంగా గాయపడిన వారికి రూ.20 వేల చొప్పున పరిహారం అందించనున్నట్లు ఆయన తెలిపారు.

ప్రమాదంలో మొత్తం 11 మంది ప్రాణాలు కోల్పోయారి, మరో నలుగురికి తీవ్ర గాయాలయ్యాయని అర్వింద్ కేజ్రివాల్ తెలిపారు. ప్రమాద సమాచారం అందిన తర్వాత చాలాసేపటికి అగ్నిమాపక సిబ్బంది ఘటన స్థలానికి వచ్చినట్లు తనకు సమాచారం ఉన్నదని, దీనిపై విచారణకు ఆదేశిస్తున్నానని ఆయన చెప్పారు.

జీఓ నెం.317పై సీఎంను కలిసిన ఖానాపూర్ ఎమ్మెల్యే..

ఆదిలాబాద్, ఫిబ్రవరి 16: రాష్ట్రంలోని ఉద్యోగులు జీవో నెంబర్ 317తో అనేక ఇబ్బందులు పడుతున్నారని ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు.

హైదరాబాద్ లోని సీఎం ఛాంబర్ లో మాట్లాడారు. ఖానాపూర్ లోని సదర్మట్ కెనాల్ ద్వారా నీటి సమస్యను పరిష్కరించాలన్నారు. అదేవిధంగా జీవో నెంబర్ 46 దివ్యాంగులు, ఉపాధ్యాయుల సమస్యలపై వివరించడం జరిగింది. సీఎం రేవంత్ రెడ్డి సానుకూలంగా స్పందించినట్లు ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు తెలిపారు.

ఎన్నికలలో మాట ఇచ్చాం.. కుల గణన చేస్తున్నాం - ఉప ముఖ్యమంత్రి భట్టి

హైదరాబాద్ , ఫిబ్రవరి 16: కుల గణన తీర్మానం పై అసెంబ్లీలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. సంపద, రాజ్యాధికారం అంతా కొందరికి వస్తుందని రాహుల్ గాంధీ కుల జనగణన చేద్దాం అన్నారని, ఆయన. చెప్పిన మాట ప్రకారం కుల జన గణన చేస్తున్నామన్నారు. ఇది చరిత్రాత్మక తీర్మానం అన్నారు. రాష్ట్ర ఎన్నికల్లో తాము ఇచ్చిన హామీని ఇప్పుడు అమలు చేస్తున్నామన్నారు. రాష్ట్రంలో ఉన్న అన్ని వర్గాల వారి వివరాలు సేకరిస్తామన్నారు. ప్రతీ ఇంటిని కులాలను సర్వే చేస్తామన్నారు. ఆర్థిక స్థితి గతులు కూడా సర్వే చేస్తామని తెలిపారు.సర్వరోగ నివారణ లాగా సర్వే ఉంటుందన్నారు. సామాజిక..ఆర్థిక..రాజకీయ మార్పులకు పునాదిగా మారబోతుందని తెలిపారు. మార్పు కోరుకునే వాళ్ళు మద్దతు ఇవ్వాలని కోరారు. సలహాలు ఇవ్వండన్నారు. కుల గణనపై క్లారిటీ తమకు ఉందని, .కన్ఫ్యూజన్ లో మీరు ఉన్నారంటూ కేటీఆర్, కడియం శ్రీహరికి క్లారిటీ ఇచ్చారు. తీర్మానం క్లియర్ గా ఉందన్నారు. ఇల్లు ఇల్లు సర్వే చేస్తున్నామన్నారు. కుల గణన అన్నం .క్లారిటీగా ఉన్నాం.. కన్ఫ్యూజ్ కాకండి అన్నారు. సభను రన్నింగ్ కామెంటరీతో కేటీఆర్.. కడియం కన్ఫ్యూజ్ చేస్తున్నారని మండిపడ్డారు. ప్రజలకు నష్టం చేసేలా చేయకండని కోరారు.

ఎన్నికల బాండ్ల ద్వారా బీజేపీకి రూ.6,566 కోట్లు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 16: ఎన్నికల బాండ్లను సుప్రీంకోర్టు రద్దు చేసిన విషయం తెలిసిందే. అయితే రాజకీయ పార్టీలకు సమర్పించే ఆ బాండ్ల గురించి కొన్ని వివరాలు తెలిశాయి. ఆ బాండ్ల ద్వారా అధికారంలోని బీజేపీ పార్టీకి 6566 కోట్లు వచ్చినట్లు తెలుస్తోంది. జస్టిస్ సంజీవ్ ఖన్నా ఇచ్చిన తీర్పులో కొన్ని పార్టీల లావాదేవీలు వెల్లడయ్యాయి. ప్రధాన ప్రతిపక్షం కాంగ్రెస్ పార్టీ కన్నా.. బీజేపీకి సుమారు ఆరు రెట్లు అధికంగా ఎన్నికల బాండ్ల రూపంలో వచ్చినట్లు తెలుస్తోంది. కాంగ్రెస్‌కు బాండ్ల రూపంలో కేవలం 1123 కోట్లు మాత్రమే వచ్చాయి. ఎలక్టోరల్ బాండ్ల విధానాన్ని ప్రశ్నించిన సీపీఎం పార్టీ.. ఒక్క రూపాయి కూడా ఆ రూపంలో రాలేదని నిర్ధారించారు.

పార్లమెంట్‌లో పొందిపరిచిన సమాచారం ప్రకారం ఇప్పటి వరకు 16,518 కోట్లు ఎన్నికల బాండ్ల రూపంలో ఆయా రాజకీయ పార్టీలకు వచ్చాయి. అయితే పార్లమెంట్‌లో పార్టీ వివరాలను వెల్లడించలేదు. కానీ సుప్రీంకోర్టు తీర్పులో ఆయా పార్టీలకు ఎంత వచ్చిందో తేలింది. ఎలక్టోరల్ బాండ్లను అందించిన దాతలు వివరాలను మాత్రం వెల్లడించలేదు.

బాండ్ల రూపంలో 2017 నుంచి 2023 మధ్య కాలంలో బీజేపీకి సుమారు 6,566 కోట్లు వచ్చాయి. బాండ్ల అందుకున్న పార్టీల్లో టీఎంసీకి 1092 కోట్లు ముట్టాయి. బీజూ జనతాదళ్‌కు 774 కోట్లు, డీఎంకేకు 616 కోట్లు, బీఆర్ఎస్‌కు 386 కోట్లు, వైఎస్ఆర్ కాంగ్రెస్‌కు 383 కోట్లు, టీడీపీకి 146 కోట్లు, శివసేనకు 101.38 కోట్లు, ఆమ్ ఆద్మీ పార్టీకి 94.28 కోట్లు .. బాండ్ల రూపంలో వచ్చాయి.

నేడు నింగిలోకి జీఎస్ఎల్వీ రాకెట్ .. 19 నిమిషాల్లో కక్ష్యలోకి..

హైదరాబాద్, ఫిబ్రవరి 16:జీఎస్ఎల్వీ ఎఫ్ 14 ప్రయోగానికి కౌంట్‌డౌన్ కొనసాగుతోంది. భారత అంతరిక్ష ప్రయోగ కేంద్రం శ్రీహరికోట నుంచి రేపు సాయంత్రం 5.35 గంటలకు ఈ రాకెట్ నింగిలోకి దూసుకెళ్లనుంది. మొత్తం 27.5 గంటల పాటు కౌంట్ డౌన్ ఉంటుంది. వాతావరణాన్ని అంచనా వేయడం, విపత్తు నిర్వహణకు సేవలు వాడుకోవడం వంటి వాటి కోసం ఇస్రో అభివృద్ధి చేసిన ఇన్‌శాట్ 3డీఎస్ ఉపగ్రహాన్ని కక్ష్యలో ప్రవేశపెట్టేందుకు జీఎస్ఎల్‌వీ ఎఫ్14 ప్రయోగాన్ని ఇస్రో చేపట్టింది. ఈ రాకెట్ 19 నిమిషాలలోగానే నిర్ణీత అంతరిక్ష కక్ష్యకు చేరేలా శాస్త్రవేత్తలు ప్రణాళికలు రూపొందించారు. ఇస్రో ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో పీఎస్ఎల్‌వీ, జీఎస్ఎల్‌వీ రాకెట్ల సాయంతో మూడేసి చొప్పున గగన్ యాన్‌కు సంబంధించి ఏడు పరీక్షలు చేస్తుంది.

కాగా, జీఎస్ఎల్వీ సిరీస్‌లో ఇది 16వ ప్రయోగం. పూర్తి స్వదేశీ క్రయోజనిక్ ఇంజన్ తో ఈ రాకెట్ ను రూపొందించారు. భారత్ బరువైన ఉపగ్రహాలను అంతరిక్షంలోకి ప్రయోగించేటప్పుడు జీఎస్ఎల్వి రాకెట్లు అవసరమయ్యాయి. ఈ తరహా ప్రయోగాలకు ఎన్నో అవరోధాలు ఏర్పడినప్పటికీ ఎప్పటికప్పుడు సాంకేతిక పరిజ్ఞానాన్ని పెంపొందించుకుంటూ జీఎస్ఎల్వి రాకెట్లను ఇస్రో పూర్తి స్థాయిలో నిర్మిస్తోంది.

కుల సర్వే"(గణన) కు అసెంబ్లీ ఆమోదం..సమున్నత సమాజ నిర్మాణానికి శ్రీకారం

– బీసి కమిషన్ ఛైర్మన్ డా. వకుళాభరణం కృష్ణమోహన్ రావు

హైదరాబాద్ ఫిబ్రవరి 16 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);రాష్ట్రం లోని ప్రజలం దరి వాస్తవ స్థితిగతులు, వివరాలను శాస్త్రీయంగా సేకరించేందుకు "సామాజిక, ఆర్థిక కుల సర్వే" నిమిత్తం ప్రవేశ పెట్టిన, ప్రభుత్వ తీర్మానం ను శాసన సభ ఏకగ్రీవంగా ఆమోదించడం పట్ల రాష్ట్ర బీసి కమిషన్ ఛైర్మన్ డా. వకుళాభరణం కృష్ణమోహన్ రావు హర్షం ప్రకటించారు. రాష్ట్రం లోని బలహీన వర్గాలు, తమ జీవితాలలో సమున్నతంగా, ఎదిగే 'లక్ష్యసాధన' కు ఇది శుభారంభంగా నిలుస్తుందని ఆయన అభిప్రాయపడ్డారు.ముఖ్యంగా బీసీలు దశాబ్దాలుగా ఇంటింటికి వెళ్లి, తమ లెక్కలు తీసి , జనాభా దామాషా మేరకు వాటా కల్పించాలని చేస్తున్న డిమాండ్, ఇన్నాళ్ళకు అది నేరవేరబోతున్నది. ఇది ఒక చారిత్రక ఘట్టానికి శ్రీకారం చుడుతుంది అని ఆయన అభిప్రాయపడ్డారు. త్వరలో చేపట్టబోయే "కుల సర్వే" త్వరితగతిన పూర్తికావాలి, ప్రభుత్వం తదనుగుణంగా చర్యలు తీసుకోవాలి, ఆ దిశగా బీసీల చిరకాల డిమాండ్లు అన్నీ క్రమంగా నెరవేరాలని డా. వకుళాభరణం ఆకాంక్షించారు.విద్యార్థి దశ నుండి అనేక సామాజిక ఉద్యమాలలో క్రియాశీలంగా పాల్గొన్న ఉద్యమ నాయకుడిగా, బీసీల హక్కులు ప్రయోజనాలకోసం కృషి చేసిన ప్రజా ప్రతినిధిగా, ప్రస్తుతం బీసి సంక్షేమ శాఖా మంత్రిగా శ్రీ పొన్నం ప్రభాకర్ ప్రభుత్వ తీర్మానం ను ప్రవేశపెట్టడం, అసెంబ్లీ ఆమోదించడం శుభారంభం అన్నారు. ఇచ్చిన హామీ మేరకు రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి, ఇంతటి మహత్తర కార్యానికి పూనుకోవడం గొప్ప విషయం అన్నారు. దీంతో రేవంత్ రెడ్డి ప్రభుత్వం "సంక్షేమ ప్రజా ప్రభుత్వం" గా చరిత్ర పుటలకెక్కుతుందన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డికి , బీసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కు ఆయన కృతజ్ఞతలు, అభినందనలు తెలిపారు.ఇలాంటి చారిత్రక ఘట్టం లో రాష్ట్ర బీసీ కమిషన్ ఛైర్మన్ గా , ప్రభుత్వానికి "కుల సర్వే" నిమిత్తం, సిఫారసు చేసే అవకాశం రావడం, ఆ సిఫారసులను, ప్రభుత్వం గౌరవించి, తీర్మానాన్ని ప్రవేశపెట్టి ఆమోదింపచేయడం పట్ల ఆయన సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఇది తన జీవితంలో గొప్ప అనుభూతిని ఇస్తున్నదని డా. వకుళాభరణం అన్నారు.

?అసెంబ్లీ లో " సామాజిక, ఆర్థిక కుల సర్వే తీర్మానం" ఏకగ్రీవంగా ఆమోదింపబడిన, అనంతరం శాసనసభలోని చాంబర్స్ లో ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి ని కలిసి అభినందనలు తెలిపారు. మంత్రి శ్రీ పొన్నం ప్రభాకర్ ఆధ్వర్యంలో రాష్ట్ర బీసి కమిషన్ ఛైర్మన్ డా.వకుళాభరణం కృష్ణ మోహన్ రావు, బీసి సంక్షేమ శాఖా ముఖ్య కార్యదర్శి బుర్రా వెంకటేశం, కమీషనర్ శ్రీమతి బాల మాయ దేవి తదితర అధికారులు ముఖ్యమంత్రిని కలిశారు. ఆయనను పుష్ప గుచ్చం, శాలువలతో సన్మానించి కృతజ్ఞతలు, అభినందనలు తెలిపారు.

కుల గణన హర్షనీయం: తెలంగాణ వంజరి సేవా సంఘం

సికింద్రాబాద్ ఫిబ్రవరి 16 (ఎక్స్ ప్రెస్ న్యూస్);తెలంగాణ రాష్ట్రంలో కుల గణన చేపట్టాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించడం ఈ మేరకు అసెంబ్లీలో తీర్మానం ప్రవేశపెట్టడం పట్ల తెలంగాణ వంజరి సేవా సంఘం హర్షం వ్యక్తం చేసింది. సికింద్రాబాద్ లో ఈరోజు సమావేశమైనా తెలంగాణ వంజర సేవా సంఘం ప్రతినిధులు మాట్లాడుతూ, ఎంతో కాలం ఎంతో కాలం నుండి అనేక బీసీ కులాలు చేసిన విజ్ఞప్తిని గత ప్రభుత్వాలు ఏమాత్రం పట్టించుకోలేదని ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం బీసీల కుల గణన చేపట్టడానికి నిర్ణయం తీసుకోవడం హర్షనీయమని వారు పేర్కొన్నారు. బీసీ కుల గణన చేపట్టిన తర్వాత బీసీ సబ్ ప్లాన్ కు మార్గం సుగమాగం అవుతుందని వారు అన్నారు. 75 ఏళ్ల స్వతంత్ర భారతదేశంలో ఎటువంటి ప్రభుత్వ పథకాలకు నోచుకోలేని వంజరి కులాన్ని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆదుకో వాలని,తెలంగాణ రాష్ట్రంలో ఉన్న వంజరి కులస్తులకు ఒక ప్రత్యేక పథకం ప్రవేశపెట్టాలని వారు రేవంత్ రెడ్డికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రవ ంలో అఖిలభారత వంజరి సేవా సంఘం జాతీయ సేన ఉపాధ్యక్షులు సాల్వేర్ కృష్ణ, తెలంగాణ వంజరి సేవా సంఘం అధ్యక్షుడు ఎదుగని శంకర్ నారాయణ, ప్రధాన కార్యదర్శి దాత్రిక ధర్మరాజు ఉపాధ్యక్షులు ఎదుగని హరినాథ్, పోత్నాక్(పిట్టల)అంజయ్య కార్యదర్శులు ఎదుగని రామకృష్ణ, లండేరి శ్రీనివాస్ తదితరులు రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయాన్ని స్వాగతించారు

బలహీనవర్గాలకు లాభం జరగాలన్నదే మా ఆకాంక్ష : కేటీఆర్

హైదరాబాద్, ఫిబ్రవరి 16:బలహీనవర్గాలకు లాభం జరగాలన్నదే తమ ఆకాంక్ష అని ఎమ్మెల్యే కేటీఆర్ తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన కులగణనపై తీర్మానం సందర్భంగా జరిగిన చర్చలో ప్రసంగించిన కేటీఆర్.. కుల గణనను స్వాగతిస్తున్నామని చెప్పారు. కులగణనకు తీర్మానం చేస్తే సరిపోదని.. దానికి చట్టబద్ధత ఉండాలని సూచించారు. దీనికోసం బిల్లును తీసుకురావాలని డిమాండ్ చేశారు. ఇందుకోసం అవసరమైతే మరో రెండు రోజులు అసెంబ్లీ సమావేశాలని పొడిగించాలని అన్నారు. కుల గణన కోసం బిల్లు తీసుకొస్తే బీఆర్ఎస్ పార్టీ తరఫున సంపూర్ణ మద్దతిస్తామని తెలిపారు. బీసీ డిక్లరేషన్‌లోని అంశాలు అన్నింటినీ అమలు చేయాలని.. అప్పుడే కులగణన సఫలమవుతుందని అభిప్రాయం వ్యక్తం చేశారు.

బలహీనవర్గాలైన బీసీల కోసం మంత్రిత్వ శాఖను పెట్టాలని కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసిన ఏకైక పార్టీ బీఆర్ఎస్ పార్టీ అని కేటీఆర్ అన్నారు. ఓబీసీ సంక్షేమ మంత్రిత్వ శాఖ పెట్టాలని గతంలోనే డిమాండ్ చేశామని కేటీఆర్ గుర్తు చేశారు. ఓబీసీ సంక్షేమ మంత్రిత్వ శాఖపై రెండుసార్లు తీర్మానాలు చేసి పంపించామని తెలిపారు. ఓబీసీ సంక్షేమ మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయాలని ప్రధాని మోదీకి కూడా విజ్ఞప్తి చేశామని చెప్పారు. ఓబీసీ శాఖ పెడితే బీసీలకు రూ.2 లక్షల కోట్లు అయినా వస్తాయని ఈ సందర్భంగా ఆశాభావం వ్యక్తం చేశారు.

తెలంగాణలో ఇంటర్ ప్రాక్టికల్ పరీక్షల్లో తప్పులు దొర్లాయి

హైదరాబాద్, ఫిబ్రవరి 16 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);: తెలంగాణలో ఇంటర్ ప్రాక్టికల్ పరీక్షల్లో తప్పులు దొర్లాయి. రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి విషయంలో అధికారులు తప్పులో కాలేశారు. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ ఓడిపోయి కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది. అలాగే రాష్ట్ర ఆర్థిక మంత్రిగా భట్టి విక్రమార్క బాధ్యతలు చేపట్టి 2 నెలలు కూడా గడిచిపోయింది. అయితే ఆర్థిక మంత్రిగా హరీశ్‌రావు అని పేర్కొంటూ అధికారులు ప్రశ్నను రూపొందించారు. ప్రస్తుతం రాష్ట్ర ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్క కాగా హరీశ్ రావు పేరుతో అచ్చువేయడం చర్చనీయాంశంగా మారింది. ప్రభుత్వం మారినా.. ఆర్థిక శాఖ మంత్రి మారినా.. మాజీ మంత్రి హరీశ్ రావును ఫైనాన్స్ మినిస్టర్‌గా పేర్కొనడంపై విమర్శలు వ్యక్తమవుతున్నాయి. దీంతో ఇంటర్ బోర్డు తీరుపై ఇంటర్ లెక్చరర్స్ జేఏసీ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తోంది.కాగా... పరీక్ష పత్రాలు తయారీ విషయంలో అధికారులు చాలా జాగ్రత్తగా వ్యవహరించాల్సి ఉంటుంది. ఎలాంటి తప్పులు దొర్లినా విద్యార్థులపై ప్రభావం చూపుతుంది. అయినప్పటికీ ఇంటర్ ప్రాక్టికల్ పరీక్షల ప్రశ్నాపత్రం తయారీలో అధికారుల నిర్లక్ష్యం బయటపడింది.

బీఆర్ఎస్ దెబ్బకు ప్రజా భవన్‌కు పరుగులు తీసిన సీఎం రేవంత్ : హరీశ్ రావు

హైదరాబాద్, ఫిబ్రవరి 16: బీఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్నా ప్రతిపక్షంలో ఉన్నా ఎప్పుడు ప్రజల పక్షాన్నే పోరాడు తుందని మరోసారి రుజువైంది. అందుకు సీఎం రేవంత్‌రెడ్డి ఉన్న ఫలంగా ప్రజా భవన్‌కు పరుగులు పెట్టడమే తాజా నిదర్శనం. అసెంబ్లీలో బీఆర్ఎస్ దెబ్బకు సీఎం రేవంత్‌రెడ్డి నేడు ప్రజాభవన్‌కు వెళ్లాల్సి వచ్చిందని మాజీ మంత్రి హరీశ్ రావు అన్నారు.

అసెంబ్లీ సమావేశాల సందర్భంగా శుక్రవారం ఆయన మీడియాతో కొద్దిసేపు చిట్‌చాట్‌చేశారు. ప్రతి రోజు ప్రజాభవన్‌కు వెళ్తానని ప్రగల్భాలు పలికిన సీఎం అధికారంలోకి వచ్చాక తొలిరోజు మాత్రమే వెళ్లారన్నారు. ఇదే విషయంపై బీఆర్ఎస్ ఆధారాలతో నిలదీశామన్నారు.

దీంతో ఈ రోజు హడావుడిగా కేవలం అరగంట ముందు సమాచారం ఇచ్చి వెళ్తున్నారన్నారు. ఇదే విషయం నిన్ననే ప్రజలకు సమాచారమిస్తే చాలా మంది తమ బాధలు చెప్పుకునేందుకు వచ్చేవారని హరీశ్ రావు తెలిపారు. బీఆర్ఎస్ పార్టీ ప్రతిపక్ష పార్టీ పాత్రను హుందాగా పోషిస్తుందన్నారు. ప్రజా సమస్యలపై గళమెత్తుతూ పేదల పక్షాన నిలుస్తామన్నారు.

వైరా నియోజకవర్గ సమస్యలపై గాళమెత్తిన ఎమ్మెల్యే రాందాస్ నాయక్

ఖమ్మం, ఫిబ్రవరి 16:(నేటినిజం ప్రతినిధి): సీతారామ ప్రాజెక్ట్ ద్వారా నియోజకవర్గంలోని అన్ని చెరువుల్లోకి నీటిని నింపేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. రిజర్వాయర్ సాగు నీటితో పాటుగా తాగునీటికి కూడా వినియోగిస్తున్నారు రిజర్వాయర్లు 18 అడుగులు మేర నీరు ఉండేలా అవసరమైన చర్యలు తీసుకోవాలని అంతేకాకుండా కుడి ఎడమ కాలువలకు అవసరమైన గైడ్వాల్ నిర్మాణానికి నిధులు మంజూరు చేసి ప్రభుత్వం వైరా ప్రాంత రైతులను ఆదుకోవాలని విన్నవించారు. కొణిజర్ల ఏన్కూరు మండలాల నుండి సాగర్ మేజర్ కాలువ ప్రవహిస్తుంది కానీ ఈ మండలాలకు సాగునీరు అందులో లేదు లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా ఈ రెండు మండలాలకు సాగునీటిని అందేలా అవసరమైన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లారు. నియోజకవర్గంలో అత్యధికంగా గిరిజన గ్రామాలు ఉన్నాయి గిరిజన గ్రామాలకు ప్రధానంగా ఐటిడిఎ ద్వారా పోడు భూములకు పట్టాలు ఇచ్చిన రైతుల పంట పొలాల్లో బోర్లు వేసిబోర్లు, విద్యుత్ సౌకర్యాన్ని కల్పించాలని ఐటీడీ ద్వారా రుణాలు మంజూరు చేయాలని విన్నవించారు. జూలూరు పాడు మండలంలో 18 ఏళ్ల క్రితం 30 పడకల ఆసుపత్రి నిర్మాణం చేపట్టారు కానీ సిబ్బందిని కూడా నియమించారు. ఎటువంటి వైద్య సేవలు అందడం లేదు గిరిజన ప్రజలను దృష్టిలో ఉంచుకొని వైద్య సేవలు అందుబాటులోకి వచ్చేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. సింగరేణి పుట్టినిల్లుగా ఉన్న కారేపల్లి మండలంలో 30 పడకల ఆసుపత్రి నిర్మాణం చేపట్టి, షాప్ నిధులు ద్వారా మండలాన్ని పూర్తిస్థాయిలో అభివృద్ధి చేయాలని కోరారు. వైరా నియోజకవర్గ కేంద్రంలో వంద పడకల ఆసుపత్రి నిర్మాణం చేపట్టాలని వంద పడకల ఆసుపత్రి నిర్మాణం చేపడితే అటు అన్ని గిరిజన గ్రామాలకు వైద్య సేవలు అందుతాయని అంతేకాకుండా నియోజకవర్గ కేంద్రంలో వ్యవసాయ, డిగ్రీ, పాలిటెక్నిక్ కళాశాలతో పాటుగా, ఇంటర్నేషనల్ పాఠశాల, స్కిల్ డెవలప్మెంట్ కేంద్రాన్ని నిర్మించాలని సభ దృష్టికి తీసుకొని వచ్చారు. ఎమ్మెల్యే రాందాస్ నాయక్ సభలో మాట్లాడిన ప్రతి అంశాన్ని పరిష్కరించే దిశగా కృషి చేస్తామని మంత్రులు సమాధానమిచ్చారు.

ఎమ్మెల్సీ కవితకు కృతజ్ఞతలు తెలిపిన ఎంపీ వద్దిరాజు

ఖమ్మం, ఫిబ్రవరి 16:(నేటినిజం ప్రతినిధి): రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితను కలిసి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. రాజ్యసభ ఎన్నికల్లో బీఆర్ఎస్ నుంచి తన అభ్యర్థిత్వం ఖరారు కావడానికి సంపూర్ణ సహకారం అందించిన కవితకు ఎంపీ రవిచంద్ర ఆమె నివాసానికి వెళ్లి తాజా పండ్లతో కూడిన బుట్టను అందజేసి కృతజ్ఞతలు తెలిపారు, ధన్యవాదాలు చెప్పారు.

నేటి కందం– నేటికి అందం

సాదాసీదా బ్రతుకును
మాదావళముగ సతతము మలచుకొనుటకై
మేదురముగ జరుపవలయు
నాదరణీయముగ మానవాత్మదినంబున్

(ఫిబ్రవరి 17 మానవ ఆత్మ దినం
WORLD HUMAN SPIRIT DAY)

–రాధశ్రీ
సెల్:9494481210

Ministry of Culture
Government of India

సాహిత్య అకాడెమీ
మరియు
ఆంధ్ర లయోల (స్వయంప్రతిపత్తి) కళాశాల, విజయవాడ
సంయుక్తంగా నిర్వహిస్తున్న
అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం
అంశం : మాతృభాషల ప్రాధాన్యత
తేది : బుధవారం, ఫిబ్రవరి 21, 2024
ఆంధ్ర లొయోల కళాశాల, విజయవాడ – 520008, ఆంధ్ర ప్రదేశ్

కార్యక్రమం
ప్రారంభ సమావేశం : ఉ.9:30 నుండి ఉ.10:30 వరకు
స్వాగత వచనాలు : కె. శ్రీనివాసరావు, కార్యదర్శి, సాహిత్య అకాడెమీ
తొలిపలుకులు : పాపినేని శివశంకర్, ప్రఖ్యాత తెలుగు రచయిత
గౌరవ అతిథి : ఫా. జి.ఏ.పి. కిశోర్ ఎస్.జె. (ప్రిన్సిపల్, ఆంధ్ర లొయోల కళాశాల
వందన సమర్పణ : కోలా శేఖర్, తెలుగు శాఖాధ్యక్షులు
మొదటి సమావేశం : ఉ.10:45 నుండి ఉ.11:45 వరకు
బృంద చర్చ – అంశం : మాతృ భాషా పరిరక్షణ
సమన్వయకర్త : గారపాటి ఉమామహేశ్వర రావు (తెలుగు)
సభ్యులు : వెంకటేశ్ మాచకనూర్ (కన్నడ)
: ఇందు మెనన్ (మలయాళం)
: ఎల్. రామమూర్తి (తమిళం)
రెండవ సమావేశం : మ.12:00 నుండి మ.1:00 వరకు – కవితా పఠనం
అధ్యక్షులు : భట్టు నాగేశ్వర రావు (బంజారా)
కవితా పఠనం : అక్షత రాజ్ పేర్ల (ఉర్దు)
: ఆర్. ఆనందన్ (ఇంగ్లీ)
: ఆత్రం మోతీరామ్ (కోలామి)
: గార రంగనాథం (తెలుగు) భోజన విరామం
మూడవ సమావేశం : మ.2:00 నుండి మ.3:30 వరకు – కవితా పఠనం
అధ్యక్షులు : వాసమల్లి (తోడ)
కవితా పఠనం : ముల్లేంగడ మాధోశ్ పూవయ్య (కొడవ)
: రామచంద్రన్ కందమల (మలయాళం)
: కొట్నాక్ సాయి కుమార్ (గోండి)
: బండ్ల మాధవ రావు (తెలుగు)
: ముందరపు హైమవతి (తెలుగు)

రోజు నీళ్లు ఎందుకు, ఎన్ని తాగాలి?!

నీరే ప్రాణికోటికి జీవనాధారం. అది ఒక విశ్వ ద్రావణి. జీవుల దప్పిక తీర్చడానికి, సాగుబడి కొనసాగడానికి పునాది నీరు. జీవకోటిలో ఒక్కొక్క జీవికి ఒక్కో విధంగా నీరు అవసరం అవుతున్నది. మనిషి ఆరోగ్య పరిరక్షణకు నీరే ప్రధానం. గొంతెండితే ప్రాణం పోయినంత పని అవుతుంది. మనిషి వయస్సు, శారీరక ధర్మాలు, చేసే పనిని బట్టి తాగవలసిన నీటి పరిమాణం ఆధారపడి ఉంటుంది. ఒక ఆరోగ్యవంతుడైన పురుషుడికి తాను తీసుకున్న ఆహారంలో నీటితో పాటు రోజుకు కనీసం 3 – 3.7 లీటర్లు (13 – 15 కప్పులు), స్త్రీకి 2.2 – 2.7 లీటర్ల (9 11.5 కప్పులు) తాగు నీరు అవసరం అవుతుందని వైద్యుల అధ్యయనాలు సూచిస్తున్నాయి. అవసరమైన పరిమాణంలో నీరు తాగనప్పటికీ ఆరోగ్యంలో వెంటనే వచ్చే ప్రమాదం ఏమి ఉండనప్పటికీ నిర్ధేషించిన నీటిని తీసుకోవడం భవిష్యత్తు ఆరోగ్య సంరక్షణకు మంచిది.

శరీర బరువు, వృత్తి, వయస్సును బట్టి నీటి అవసరం:

మనం చేసే వృత్తి/పనిని బట్టి కూడా నీటి అవసరం మారుతుంది. శారీరక శ్రమలో నిమగ్నమైన ప్రజలు చెమట రూపంలో దేహంలోని నీటిని కోల్పోతారు. ఇలాంటి శ్రామికులు, క్రీడాకారులకు తాగు నీరు అధికంగా అవసరం అవుతుంది. వేడి ప్రాంతాల్లో నివసించే జనులు, భారీ శరీరం కలిగి ప్రజలు, కండరాల ద్రవ్యరాశి ఉన్న వారు, గర్భిణులు, పిల్లలకు రొమ్ము పాలు తాగించే అమ్మలు, మూత్రపిండాల్లో రాళ్లు ఉన్న వారు, మూత్ర పిండ సమస్యలు ఉన్న వారు నీటిని అధికంగా తీసుకోవలసి ఉంటుంది. అంతే కాకుండా వయస్సు పెరిగిన కొద్దీ కండరాలు బలహీన పడుతూ కొవ్వుల పరిమాణం పెరుగుతుంది. కండరాలు తక్కువ, కొవ్వులు అధికంగా ఉన్న శరీరాలకు నీరు తక్కువ అవసరం అవుతుంది. వయస్సు పెరిగిన కొద్ది దాహం కావడం అనే అనుభవం తగ్గుతుంది.

శరీరంలో నీరు తగ్గితే ప్రమాదం:

శరీరంలో నీరు తగ్గితే నిర్జలీకరణం లేదా డీహైడ్రేషన్ జరిగి దాహం వేయడం ప్రారంభమవుతుంది. నీరు తగ్గినపుడు చర్మం పొడి పారడం, చల్లగా ఉండడం లాంటి లక్షణాలు బయట పడతాయి. శరీరం అధిక డీహైడ్రేషన్‌కు లోనయునపుడు తల నొప్పి, కళ్లు/గొంతు పొడి పారడం, మూత్ర రాకపోవడం, ముదురు పసుపు రంగులో మూత్రం రావడం, మత్తు రావడం, స్పృహ కోల్పోవడం, నిద్రలేమి, చికాకు, శ్వాస తగ్గడం, గుండె వేగంగా కొట్టుకోవడం లాంటి రడలక్షణాలు కనుపిస్తాయి. రాత్రి 6 – 8 గంటలు నిద్ర పోయి ఉదయం లేవగానే శరీరంలో నీటి శాతం తగ్గుతుంది. ఉదయం నిద్ర లేవగానే ఒకటి రెండు గ్లాసుల నీరు తాగితే మంచిది.

శరీరంలో నీటి పాత్ర:

ఆరోగ్య సంరక్షణలతో నీటి పాత్ర అద్వితీయం. శరీర కణజాలాలకు ఖనిజ లవణాలను అందించడం, కీళ్ళకు కందెనగా పని చేయడం, అవయవాలను రక్షించడం, శరీర ఉష్ణోగ్రతను నియంత్రించడం, జీవ క్రియలు సజావుగా జరగడం, దేహంలోని వ్యర్థాలను మూత్రం రూపంలో తొలగించడం, పేగుల కదలికలు లాలాజలాన్ని తయారు చేయడం, కణజాలం/వెన్నుపూసను రక్షించడం, రక్తం రూపంలో ఆక్సీజన్ సరఫరా చేయడం, హాని కారక సూక్ష్మజీవులను తొలగించడం, ఎలక్ట్రోలైట్ల సమతుల్యత సాధించడం, సక్రమంగా గుండె కొట్టుకోవడం, చెమట/మూత్రం/మలం విసర్జన క్రియల నియంత్రణ, శారీరక పని తీరు పెరగడం, మలబద్ధకాన్ని కట్టడి చేయడం లాంటి ఇతర అనేక ప్రయోజనాలను తాగే నీరు కలిగి ఉంటుంది.

పండ్లు, కూరగాయల ద్వారా నీరు:

మనం తీసుకునే ఆహారంలో కూడా నీటి శాతం అధికంగా ఉంటుందని గమనించాలి. పుచ్చకాయ, దానిమ్మ, ఆరెంజ్‌లు, గ్రేప్స్, ఆపిల్ లాంటి పండ్లుతో పాటు ఆకు కూరలు, బ్రకోలి లాంటి పలు రకాల కూరగాయల్లో కూడా నీరు అధికంగా ఉంటుంది.

మనం తీసుకునే ఆహారం ద్వారా 20 శాతం నీటి అవసరం తీరుతుంది. శరీరంలో నీటి సమతుల్యత దెబ్బ తిన్నపుడు ఖనిజ లవణాలపై ప్రతికూల ప్రభావం పడి విష ప్రభావం పెరుగుతుందని తెలుసు కోవాలి. నీరు అవసరం కన్న ఎక్కువ తీసుకున్నపుడు ఆరోగ్యంపై ఎలాంటి అనుకూల/ ప్రతికూల ప్రభావం పడదని తెలుసు కోవాలి.

వృత్తిలో పడిపోయి నీటిని తక్కువగా తీసుకోవడం ఆరోగ్యానికి ప్రమాదకరమని గమనించాలి. రోజు క్రమం తప్పకుండా ఉదయం నుంచి సాయంత్రం వరకు నీటిని తరుచుగా తీసుకోవాలి.

ఒకేసారి లీటరు నీళ్లు తాగి 5, 6 గంటలు తాగక పోవడం లాంటి అలవాట్లు మంచిది కాదు. శరీర అవసరం మేరకు హైడ్రేషన్‌ను కాపాడుకుంటూ, డీహైడ్రేషన్ రుగ్మతలను తరిమి కొడదాం, ఆరోగ్యకర సమాజాన్ని నిర్మించుకుందాం.

– డా॥ బుర్ర మధుసూదన్ రెడ్డి,
99497 00037

ఎన్నికల బాండ్ల ద్వార బీజేపీ పార్టీకి 6566 కోట్లు.. బీఆర్ఎస్‌కు 386 కోట్లు..?

న్యూఢిల్లీ ఫిబ్రవరి 16 (ఎక్స్ ప్రెస్ న్యూస్ : ఎన్నికల బాండ్ల ను సుప్రీంకోర్టు రద్దు చేసిన విషయం తెలిసిందే. అయితే రాజకీయ పార్టీలకు సమర్పించే ఆ బాండ్ల గురించి కొన్ని వివరాలు తెలిశాయి. ఆ బాండ్ల ద్వారా అధికారంలోని బీజేపీ పార్టీకి 6566 కోట్లు వచ్చినట్లు తెలుస్తోంది. జస్టిస్ సంజీవ్ ఖన్నా ఇచ్చిన తీర్పులో కొన్ని పార్టీల లావాదేవీలు వెల్లడయ్యాయి. ప్రధాన ప్రతిపక్షం కాంగ్రెస్ పార్టీ కన్నా.. బీజేపీకి సుమారు ఆరు రెట్లు అధికంగా ఎన్నికల బాండ్ల రూపంలో వచ్చినట్లు తెలుస్తోంది. కాంగ్రెస్‌కు బాండ్ల రూపంలో కేవలం 1123 కోట్లు మాత్రమే వచ్చాయి. ఎలక్టోరల్ బాండ్ల విధానాన్ని ప్రశ్నించిన సీపీఎం పార్టీ.. ఒక్క రూపాయి కూడా ఆ రూపంలో రాలేదని నిర్ధారించారు. పార్లమెంట్‌లో పొందిపరిచిన సమాచారం ప్రకారం ఇప్పటి వరకు 16,518 కోట్లు ఎన్నికల బాండ్ల రూపంలో ఆయా రాజకీయ పార్టీలకు వచ్చాయి. అయితే పార్లమెంట్‌లో పార్టీ వివరాలను వెల్లడించలేదు. కానీ సుప్రీంకోర్టు తీర్పులో ఆయా పార్టీలకు ఎంత వచ్చిందో తేలింది. ఎలక్టోరల్ బాండ్లను అందించిన దాతలు వివరాలను మాత్రం వెల్లడించలేదు. బాండ్ల రూపంలో 2017 నుంచి 2023 మధ్య కాలంలో బీజేపీకి సుమారు 6,566 కోట్లు వచ్చాయి. బాండ్ల అందుకున్న పార్టీల్లో టీఎంసీకి 1092 కోట్లు ముట్టాయి. బీజూ జనతాదళ్‌కు 774 కోట్లు, డీఎంకేకు 616 కోట్లు, బీఆర్ఎస్‌కు 386 కోట్లు, వైఎస్ఆర్ కాంగ్రెస్‌కు 383 కోట్లు, టీడీపీకి 146 కోట్లు, శివసేనకు 101.38 కోట్లు, ఆమ్ ఆద్మీ పార్టీకి 94.28 కోట్లు .. బాండ్ల రూపంలో వచ్చాయి.

కులగణన తీర్మానానికి బీఆర్ఎస్ పార్టీ మద్దతు

హైదరాబాద్ ఫిబ్రవరి 16 (ఎక్స్ ప్రెస్ న్యూ స్); కులగణన తీర్మానానికి బీఆర్ఎస్ పార్టీ మద్దతు తెలిపింది. తీర్మానంపై బీఆర్ఎస్ తరఫున మాజీ మంత్రి గంగుల కమలాకర్ మాట్లాడారు. కులగణన పకడ్బంధీగా నిర్వహించాలని ఈ సందర్భంగా ప్రభుత్వానికి గంగుల సూచించారు. అదేవిధంగా కులగణనపై తీర్మానం మాత్రమే కాదు చట్టం చేస్తే బాగుంటుందని అన్నారు. భవిష్యత్తులో న్యాయపరమైన చిక్కులు రాకుండా కులగణన చట్టం ఉండాలని, ఎలాంటి కోర్టు కేసులకు అవకాశం ఉండకూడదని గంగుల సూచించారు. కులగణన పూర్తికాగానే వెంటనే చట్టం చేస్తే బాగుంటుందని అభిప్రాయ పడ్డారు. కులగణన తర్వాత చట్టం ఎలాంటి పథకాలు అమలు చేయనుందో ముందే చెప్పాలన్నారు. స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించాలని కోరారు. ఎంబీసీలను మొదటి గుర్తించినదే తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ అని గంగుల చెప్పారు. ఎంబీసీలకు మంత్రి పదవి ఇవ్వాలని సూచించారు. బీసీ సబ్‌ప్లాన్‌ను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. బీహార్లో ఇప్పటికే కులగణన చేశారని, కానీ న్యాయపరమైన చిక్కులు వచ్చాయని ఆయన గుర్తుచేశారు.

పేటీఎం పేమెంట్స్ బ్యాంకు మరో ఎదురుదెబ్బ

– జాబితా నుంచి తొలగించిన ఐహెచ్ఎంసీఎల్..

న్యూ డిల్లీ ఫిబ్రవరి 16 (ఎక్స్ ప్రెస్ న్యూ స్) పేటీఎం పేమెంట్స్ బ్యాంకు మరో ఎదురుదెబ్బ తగిలింది. ఇండియన్ హైవే మేనేజ్‌మెంట్ కంపెనీ లిమిటెడ్ (ఎఊఓఅఒ) అధీకృత బ్యాంకుల జాబితా నుంచి పేటీఎం బ్యాంక్‌ను తొలగించింది. ఆర్‌బీఐ ఆంక్షల నేపథ్యంలో ఐహెచ్‌సీఎల్ ఈ నిర్ణయం తీసుకున్నది. తాము ప్రకటించిన 32 బ్యాంకుల నుంచే ఫాస్టాగ్‌లు తీసుకోవాలని సూచించింది. ఈ 32 అధీకృత బ్యాంకుల్లో ఎయిర్‌టెల్ పేమెంట్స్ బ్యాంక్, అలహాబాద్ బ్యాంక్, బ్యాంక్ ఆఫ్ బరోడా, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, ఐసీఐసీఐ బ్యాంక్, ఐడీబీఐ బ్యాంక్, పంజాబ్ నేషనల్ బ్యాంక్, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, యస్ బ్యాంక్ సహా మరికొన్ని బ్యాంకులున్నాయి. అయితే, భారత్‌లో ఎనిమిది కోట్ల మందికిపైగా 'ఫాస్టాగ్' వినియోగదారులు ఉన్నారని.. ఇందులో పేటీఎం పేమెంట్స్ బ్యాంక్ (ఖఖఃఒ) మార్కెట్ వాటా దాదాపు 30శాతంగా ఉందని నేషనల్ హైవేస్ అథారిటీ ఆఫ్ ఇండియా (ఔఊఎఐ)కు చెందిన సీనియర్ అధికారి ఒకరు తెలిపారు. ఇంతకు ముందు ఐహెచ్‌సీఎల్ గతేడాది జనవరి 19న పేటీఎం పేమెంట్స్ బ్యాంక్ కొత్త ఫాస్టాగ్‌ల జారీని నిలిపివేసింది. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఇటీవల పేటీఎం పేమెంట్స్ బ్యాంక్ ఫిబ్రవరి 29 తర్వాత కొత్త అకౌంట్స్, డిపాజిట్లు, క్రెడిట్ ట్రాన్సాక్షన్స్ జరుపొద్దని ఆదేశించిన విషయం తెలిసిందే. అయితే, నిబంధనలు పాటించకపోవడంతో ఆదేశాలు జారీ చేసినట్లు సెంట్రల్ బ్యాంక్ ఒక ప్రకటనలో తెలిపింది. ఇదిలా ఉండగా.. ఆర్‌బీఐ మార్గదర్శకాల మేరకు తాజా ఫాస్టాగ్ కేవైసీ (నో యువర్ కస్టమర్) ప్రక్రియను పూర్తి చేయడానికి 'ఫాస్టాగ్' యూజర్స్‌ను ప్రోత్సహిస్తున్నట్లు ఐహెచ్‌సీఎల్ పేర్కొంది. యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, త్రిసూర్ డిస్ట్రిక్ట్ కో–ఆపరేటివ్ బ్యాంక్, సౌత్ ఇండియన్ బ్యాంక్, సరస్వత్ బ్యాంక్, నాగ్‌పూర్ నాగరిక్ కో–ఆపరేటివ్ బ్యాంక్, కోటక్ మహీంద్రా బ్యాంక్, కరూర్ వైశ్య బ్యాంక్, జేఅండ్‌కే బ్యాంక్, ఇండస్ఇండ్ బ్యాంక్, ఇండియన్ బ్యాంక్, ఐడీఎఫ్‌సీ ఫస్ట్ బ్యాంక్, ఫినో బ్యాంక్, ఈక్విటబుల్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్, కాస్మోస్ బ్యాంక్, సిటీ యూనియన్ బ్యాంక్ లిమిటెడ్, సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, కెనరా బ్యాంక్, బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర, ఏయూ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్, యాక్సిస్ బ్యాంలకు 'ఫాస్టాగ్' సేవలు అందిస్తున్నాయి. రేడియో ఫ్రీక్వెన్సీ ఐడెంటిఫికేషన్ (ఖీఈఎఆ) సాంకేతికతతో కూడిన 'ఫాస్టాగ్' లింకయిన బ్యాంక్ ఖాతాల నుంచి నేరుగా హైవేటోల్ ఫీజులు చెల్లించేందుకు అవకాశం ఉంటుంది.

కృష్ణపట్నంలో భారీ నౌక..కంటైనర్ టెర్మినల్ మూత పడలేదన్న మంత్రి కాకాణి..

అమరావతి, ఫిబ్రవరి 16: ఆసియా ఖండంలో అతిపెద్ద ఓడరేవు అయిన అదాని కృష్ణపట్నం పోర్టుపై వివాదం చెలరేగింది. కృష్ణపట్నం ఓడరేవు మూతపడిందని అఖిలపక్ష పార్టీలు ఆరోపించగా.. కంటైనర్ టెర్మినల్ మూతపడలేదని రుజువు చేస్తూ ఓడరేవు యాజమాన్యం 2800 కంటైనర్లతో ఉన్న నౌకను శుక్రవారం కృష్ణపట్నం ఓడరేవుకు తీసుకువచ్చింది. ఇటీవల అధికార పార్టీ, అఖిల పక్ష పార్టీల మధ్య కంటైనర్ టెర్మినల్ వార్ జరుగుతోంది. ఈ నేపథ్యంలో సమస్యకు పరిష్కారం దొరికింది. కృష్ణపట్నం పోర్టు అధికారుల సమాచారం మేరకు మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి ఓడరేవుకు చేరుకుని కంటైనర్ల నౌకను సందర్శించారు. మీడియాకు వాస్తవ విషయాలు తెలియజేశారు. పోర్టు ఉన్నతాధికారు లు కంటైనర్ల నౌక గురించి మంత్రికి సమగ్రంగా నివేదిక ఇచ్చారు. అఖిలపక్ష పార్టీలు కృష్ణపట్నం పోర్టుపై రాజకీయాలు చేశాయని మంత్రి కాకాణి అన్నారు.

ప్రతి నెల లోక్ సభ నియోజకవర్గంలో జాబ్ మేళా- కేశినేని చిన్ని

అమరావతి, ఫిబ్రవరి 16: ఇంజనీరింగ్ చదివిన విద్యార్థులకు ఐదు వేల రూపాయల వలంటరీ ఉద్యోగం ఇచ్చి.. ఉద్యోగాలు ఇచ్చానని ప్రగల్భాలు పలుకుతున్నారని.. ఈ సైకో జగన్, నెలకు ఐదు వేల రూపాయల జీతం ఒక కుటుంబానికి ఎలా సరిపోతుందని విజయవాడ పార్లమెంట్ నియోజకవర్గ తెలుగు దేశం సీనియర్ నాయకుడు, కేశినేని ఫౌండేషన్ అధినేత కేశినేని శివనాథ్ చిన్ని వైసీపీ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. నిరుద్యోగ రహిత విజయవాడ పార్లమెంటును చూడటమే ప్రధాన లక్ష్యంగా టీఎన్ఎస్ఎఫ్ సహకారంతో చిన్ని మెగా జాబ్ మేళా కార్యక్రమం శుక్రవారం విజయవాడ బెంజిసర్కిల్ వద్ద ఉన్న లారీ ఓనర్స్ అసోసియేషన్ హాల్ లో నిర్వహించారు.

ప్రజల సంక్షేమం కోసం కార్యక్రమాలు..

ఈ మెగా జాబ్ మేళా ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ నిరంతరం ప్రజల సంక్షేమం కోసం కార్యక్రమాలు చేపట్టే విజయవాడ తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ బాటలోనే నడుస్తానన్నారు. గత నాలుగేళ్లు నుంచి రాష్ట్రం లో ఒక్క జాబ్ కూడా సైకో జగన్ ఇవ్వలేకపోయారన్నారు. హైదరాబాద్ లో చంద్రబాబు ఐ.టి సెక్టార్ డెవలప్ చేయకముందు ఇంజనీరింగ్ గ్రాడ్యుయేట్స్ కి 800 రూపాయలకు కూడా ఉద్యోగం దొరికే పరిస్థితి లేదన్నారు. నిరుద్యోగులను ఆదుకునేందుకు విజయవాడ పార్లమెంట్ నియోజవ ర్గంలో ప్రతి నెల జాబ్ మేళా నిర్వహి స్తామన్నారు. జగ్గయ్యపేట నందిగామ నియోజవర్గాల్లో ఈ నెల 22వ తేదీన,, మైలవరం, తిరువూరు నియోజక వర్గా ల్లో ఈనెల 26వ తేదీ జాబ్ మేళా నిర్వహించనున్నట్లు చిన్ని ప్రకటించారు.

ఒక పెద్ద గ్లోబల్ కంపెనీ "క్రిస్ప్ హాంగ్-కాంగ్ లిమిటెడ్," నుంచి జూవి 1,500 మిలియన్ భారీ ఎగుమతి ఆర్డర్ పొందిన గ్రేడియంట్

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 16:తమ గ్లోబల్ కార్యకలాపాల కోసం హాంకాంగ్‌లో ప్రధాన కార్యాలయాన్ని కలిగి ఉన్న అంతర్జాతీయ సంస్థ "క్రిస్ప్ హాంగ్–కాంగ్ లిమిటెడ్, హాంగ్–కాంగ్" నుండి కంప్యూటర్ హార్డ్‌వేర్ ఎగుమతి ఆర్డర్‌తో ప్రీ–లోడ్ చేసిన సాఫ్ట్‌వేర్ సరఫరా కోసం భారీ ఆర్డర్‌ను గ్రేడియంట్ పొందింది.

మునుపు గ్రేడియంట్ ఏప్రిల్ 2023లో తమ యుఎస్ కార్యకలాపాల కోసం ఉక్రెయిన్‌లో ప్రధాన కార్యాలయం కలిగిన అంతర్జాతీయ జాయింట్ స్టాక్ కంపెనీ విసికామ్ నుండి మరియు జూన్ 2023లో వారి గ్లోబల్ కార్యకలాపాల కోసం ఎజఎ ఇంటర్నేషనల్ లిమిటెడ్, హాంగ్–కాంగ్ నుంచి జిఐఎన్ ప్రాజెక్ట్‌లను పొందింది. ప్రస్తుతం ఉఎా ప్రాజెక్ట్‌లు దాని చెన్నై సౌకర్యం నుండి అమలు చేయబడుతున్నాయి.

ఈ ప్రయత్నాలు ఐటి , ఐటి –హార్డ్‌వేర్ డ ఐటీఈఎన్ వ్యాపారంలో గ్రేడియంట్ యొక్క ఐటి డివిజన్ విస్తరణ మరియు వైవిధ్యీకరణ ప్రణాళికలో భాగంగా ఉన్నాయి. ఇప్పటికే నమూనాలు ఆమోదించబడ్డాయి మరియు మొదటి బ్యాచ్ ఎగుమతులు ఫిబ్రవరి 2024లో పూర్తయ్యే అవకాశం ఉంది.

కంపెనీ తన విస్తరణ కార్యక్రమం కోసం గౌరా ఫౌంటెన్‌హెడ్, హై–టెక్ సిటీ, మాదాపూర్, హైదరాబాద్‌లో సరికొత్త కార్పొరేట్ కార్యాలయాన్ని కొనుగోలు చేసింది, ఇది ఏప్రిల్ 2024 నాటికి పూర్తిగా పని చేస్తుంది.

బర్డ్ ఫ్లూ కలకలం - మూడు నెలల పాటు చికెన్ షాపులు బంద్

నెల్లూరు, ఫిబ్రవరి 16:జిల్లాలో బర్డ్‌ఫ్లూ కలకలం రేగింది. జిల్లాలోని పలు ప్రాంతాల్లో బర్డ్ ఫ్లూతో వేల సంఖ్యలో కోళ్లు చనిపోయాయి. దీంతో పశుసంవర్ధకశాఖ అధికారులు కోళ్లకు సంబంధించిన శాంపిల్స్‌ను భోపాల్‌లోని టెస్టింగ్ కేంద్రానికి పంపించారు. నెల్లూరులోని చాటగుట్ల, గుమ్మళ్లదిబ్బలో బర్డ్ ఫ్లూ కారణంగా వేల సంఖ్యలో కోళ్లు చనిపోయాయి. దీంతో అధికారులు అప్రమత్తమయ్యారు. కాగా.. బర్డ్ ఫ్లూతోనే కోళ్లు చనిపోతున్నాయని జిల్లా యంత్రాంగం నిర్ధారణకు వచ్చింది.

మూడు నెలలు చికెన్ షాపులు బంద్

ఈ నేపథ్యంలో కోళ్లు మృతిచెందిన ప్రాంతానికి పది కిలోమీటర్ల పరిధిలో మూడు రోజుల పాటు చికెన్ షాపులు మూసివేయాలని, కిలోమీటర్ పరిధిలో ఉన్న చికెన్ షాపులు మూడు నెలల పాటు మూసివేయాలని కలెక్టర్ ఆదేశించారు. చనిపోయిన కోళ్లను భూమిలో పాతిపెట్టాలని సూచించారు. అలాగే.. బర్డ్ ఫ్లూపై ప్రజల్లో అవగాహన కల్పించాలన్నారు.

ఈ గ్రామాలలో ప్రజలు కొన్ని రోజుల పాటు చికెన్ కు దూరంగా ఉండాలని సూచించారు.

నిబంధనలు ఉల్లంగించి చికెన్ షాపులు తెరిచినట్లయితే వ్యాపారులపై కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ వార్నింగ్ ఇచ్చారు.

జాతీయ ఆయుష్ మిషన్ ప్రాంతీయ సమీక్షా సమావేశంలో పాల్గొన్న కేంద్ర ఆయుష్ మంత్రి

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 16:బీహార్ లోని పాట్నాలో ఆయుష్ మంత్రిత్వ శాఖ నిర్వహించిన బీహార్, ఛత్తీస్ గఢ్, జార్ఖండ్, మధ్యప్రదేశ్, ఒడిశా, ఉత్తర ప్రదేశ్ రాష్ట్రాల ప్రాంతీయ సమీక్షా సమావేశంలో కేంద్ర ఆయుష్, ఓడరేవులు, షిప్పింగ్, జల రవాణా శాఖ మంత్రి శ్రీ సర్బానంద సోనోవాల్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడిన మంత్రి సమగ్ర ఆరోగ్య రక్షణ వ్యవస్థ కోసం ప్రపంచం ఎదురుచూస్తోంది అన్నారు. సమగ్ర ఆరోగ్య సంరక్షణ అందించే అంశంలో కీలక పాత్ర పోషించే సామర్థ్యం ఉన్న యోగ, ఆయుష్ ప్రపంచ దృష్టిని ఆకర్షిస్తున్నాయని మంత్రి తెలిపారు.

రాష్ట్ర వార్షిక కార్యాచరణ ప్రణాళిక (ఎస్ఏఎపి) కింద రాష్ట్ర / కేంద్ర పాలిత ప్రాంతాల ప్రభుత్వాలు ప్రతిపాదించిన వివిధ కార్యకలాపాలను అమలు చేయడానికి కేంద్ర ప్రాయోజిత పథకంగా అమలు జరుగుతున్న జాతీయ ఆయుష్ మిషన్ కింద ఆయుష్ మంత్రిత్వ శాఖ సహకారం అందిస్తోంది. . ఆయుష్ ఆరోగ్య సంరక్షణ సౌకర్యాలను బలోపేతం చేయడం, మెరుగుపరచడం ద్వారా దేశవ్యాప్తంగా ఆయుష్ ఆరోగ్య సంరక్షణ సేవలు అందించాలనే దార్శనికత, లక్ష్యంతో జాతీయ ఆయుష్ మిషన్ అమలు జరుగుతోంది. జాతీయ ఆయుష్ మిషన్ లో భాగంగా 2023–24 నాటికి ఆయుష్ మంత్రిత్వ శాఖ ద్వారా 12,500 ఆయుష్ హెల్త్ అండ్ వెల్నెస్ సెంటర్లు (ఏహెచ్చబ్ల్యూసీ) ప్రారంభించడానికి కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపింది.

2014–15 నుంచి జాతీయ ఆయుష్ మిషన్ కింద 07 రాష్ట్రాలకు (బీహార్, ఛత్తీస్గఢ్, జార్ఖండ్, మధ్యప్రదేశ్, ఒడిశా, ఉత్తరప్రదేశ్, పశ్చిమ బెంగాల్) ఆయుష్ మంత్రిత్వ శాఖ ఇప్పటివరకు రూ.1712.54 కోట్లు విడుదల చేసింది. 2022–23 వరకు రాష్ట్రాల్లోని 58 ఇంటిగ్రేటెడ్ ఆయుష్ ఆసుపత్రుల ఏర్పాటుకు మంత్రిత్వ శాఖ సహకారం అందించింది. వాటిలో 14 ఆసుపత్రులు పని చేయడం ప్రారంభించాయి. ఈ 07 రాష్ట్రాల్లో ఉన్న 12,500 ఎహెచ్ డబ్ల్యుసిలలో 4235 ఎహెచ్ డబ్ల్యుసిలకు మంత్రిత్వ శాఖ ఇప్పటికే సహకారం అందించింది. వాటిలో 3439 పనిచేస్తున్నాయి.

అయోధ్యలో ఆయుర్వేద వైద్య కళాశాల, 2022–23 లో ఉత్తరప్రదేశ్ వారణాసిలో నూతన హోమియోపతి మెడికల్ కాలేజీ, పశ్చిమ బెంగాల్ లోని హౌరా లో యోగా అండ్ నేచురోపతి కళాశాల ఏర్పాటుకు జాతీయ ఆయుష్ మిషన్ కింద మంత్రిత్వ శాఖ సహకారం అందించింది.

.ఆయుష్ విద్యా సంస్థల నిర్మాణ పనులను త్వరితగతిన వేగవంతం చేసి సాధ్యమైనంత త్వరగా వాటిని అందుబాటులోకి తీసుకు రావడానికి చర్యలు తీసుకోవాలని ఉత్తరప్రదేశ్, పశ్చిమ బెంగాల్ ఆయుష్ బృందానికి కేంద్ర మంత్రి వ్యక్తిగతంగా విజ్ఞప్తి చేశారు. ఆమోదించిన సమీకృత ఆయుష్ ఆసుపత్రుల నిర్మాణ పనులను వేగవంతం చేయడానికి తక్షణ చర్యలు చేపట్టాలని, ప్రజలు ఆయుష్ సేవలు వినియోగించుకునే విధంగా వాటిని త్వరితగతిన అందుబాటులోకి తీసుకురావాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వాలను కోరారు.

సమగ్ర ఆరోగ్య రక్షణ కోసం ప్రజలకు అవసరమైన అవసరమైన వివిధ ఆయుష్ సౌకర్యాలు అందించడానికి జాతీయ ఆయుష్ మిషన్ మార్గదర్శకాల్లో చేర్చిన ఆయుష్ ప్రజారోగ్య కార్యక్రమాల అమలు పై దృష్టి పెట్టాలని కేంద్ర మంత్రి రాష్ట్రాలకు విజ్ఞప్తి చేశారు. ఆయుష్ ద్వారా పాఠశాల పిల్లలకు ఆరోగ్యకరమైన జీవనశైలిని ప్రోత్సహించడానికి ప్రవేశపెట్టిన ఆయుర్ విద్య , ఆయుష్ మాతా శిశు , నవజాత శిశువుల కోసం అమలు చేస్తున్న సుప్రజ , ఆస్టియో ఆర్థరైటిస్, ఇతర కండరాల రుగ్మతల నివారణ , నిర్వహణ కోసం ఆయుష్ ఆధారిత వృద్ధాప్య కార్యక్రమం వయో మిత్ర , ఆయుష్ మొబైల్ మెడికల్ యూనిట్లు మొదలైన కార్యక్రమాలు ఆయుష్ వ్యవస్థను బలోపేతం చేస్తాయి. శోషరస ఫైలేరియాసిస్ నివారణ కోసం అమలు చేస్తున్న ఆయుష్ ఫర్ మోర్బిడిటీ మేనేజ్మెంట్ అండ్ డిజెబిలిటీ ప్రివెన్షన్ (ఎంఎండిపి) జాతీయ కార్యక్రమాన్ని విస్తృతంగా చేపట్టాలని రాష్ట్ర ప్రభుత్వాలు ముఖ్యంగా బీహార్, ఉత్తర ప్రదేశ్, ఛత్తీస్గఢ్ రాష్ట్రాలకు మంత్రి సూచించారు.

కేంద్ర సహాయ మంత్రి డాక్టర్ ముంజవర మహేందభాయ్ మాట్లాడుతూ ఆయుష్ మంత్రిత్వ శాఖ పరిధిలో పశ్చిమ బెంగాల్ లోని కోల్ కతాలో నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ హోమియోపతి, ఉత్తరప్రదేశ్ లోని ఘజియాబాద్ లో నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ యునాని మెడిసిన్ తో పాటు భాగస్వామ్య రాష్ట్రాల్లో 26 కేంద్ర/ ప్రాంతీయ పరిశోధనా సంస్థలు/ కేంద్రాలు/ క్లినికల్ రీసెర్చ్ యూనిట్లు/ డ్రగ్ స్టాండర్డైజేషన్ యూనిట్ మొదలైన సంస్థలు పనిచేస్తున్నాయని వివరించారు. ఆరోగ్య సేవలు అందించడానికి స్టేట్ ప్రోగ్రామ్ మేనేజ్మెంట్ యూనిట్ (ఖఖఓఒ)/ కింద కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ లు , టెలీమెడిసిన్,ఉత్తమ ప్రజారోగ్య విధానాలు పంచుకోవడం, ఐఈసీ, పర్యవేక్షణ, క్షేత్ర స్థాయిలో సందర్శనలు మొదలైన వాటితో సహా జాతీయ ఆరోగ్య మిషన్ కింద వివిధ కార్యకలాపాలు అమలు జరుగుతున్నాయని ఆయన వివరించారు.

దేశంలో ఆయుష్ వ్యవస్థల అభివృద్ధి ప్రోత్సాహం కోసం రాష్ట్ర / కేంద్ర పాలిత ప్రాంతాల సహకారంతో ఆయుష్ మంత్రిత్వ శాఖ జాతీయ ఆయుష్ మిషన్ ను ప్రధాన పథకంగా అమలు చేస్తోందని మంత్రిత్వ శాఖ కార్యదర్శి వైద్య రాజేష్ కొటేచా తెలిపారు. గత ఏడాదితో పోలిస్తే జాతీయ ఆయుష్ మిషన్ పథకానికి బడ్జెట్ కేటాయింపులు కూడా రూ.800 కోట్ల నుంచి .1200 కోట్ల రూపాయలకు పెరిగాయి.

ఆయుష్ మంత్రిత్వ శాఖ సంయుక్త కార్యదర్శి కవితా గార్గ్ సంబంధిత రాష్ట్రాల జాతీయ ఆయుష్ మిషన్ స్థితి గురించి క్లుప్తంగా వివరించారు. ఈ సమావేశంలో ఆయుష్ మంత్రిత్వ శాఖ కార్యదర్శి లీనా జోహారీ, ఉత్తరప్రదేశ్ ప్రిన్సిపల్ సెక్రటరీ ప్రత్యయ్ అమిత్, బీహార్ అదనపు ప్రధాన కార్యదర్శి అలంకృత తదితరులు పాల్గొన్నారు.

రాజశ్యామల యాగం- పాల్గొన్న చంద్రబాబు దంపతులు

అమరావతి, ఫిబ్రవరి 16:టీడీపీ అధినేత చంద్రబాబు ఉండవల్లిలోని తమ నివాసంలో రాజశ్యామల యాగం నిర్వహిస్తున్నారు. ఇవాళ తొలిరోజున చంద్రబాబు, భువనేశ్వరి దంపతులు పూజా కార్యాక్రమాల్లో పాల్గొన్నారు. రాజశ్యామల యాగ

రూ.235.14 కోట్లను కేంద్ర వ్యవసాయం & రైతు సంక్షేమ విభాగం విడుదల- కేంద్ర మంత్రి శోభా కరంద్లాజే

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 16:2023-24 ఆర్థిక సంవత్సరానికి 'రాష్ట్రీయ కృషి వికాస్ యోజన' (ఆర్‌కేవీవై) 3వ విడత కింద కర్ణాటక రాష్ట్రానికి ఈ రోజు రూ.235.14 కోట్లను కేంద్ర వ్యవసాయం ఉ రైతు సంక్షేమ విభాగం విడుదల చేసిందని కేంద్ర వ్యవసాయం ఉ రైతు సంక్షేమ శాఖ సహాయ మంత్రి శోభా కరంద్లాజే చెప్పారు. ఆ నిధులను కర్ణాటక ప్రభుత్వం ఈ కార్యక్రమాల కోసం ఉపయోగిస్తుంది: (1) 'రాష్ట్రీయ కృషి వికాస్ యోజన' - ఆర్‌కేవీవై (డీపీఆర్) (2) సాయిల్ హెల్త్ ఉ ఫెర్టిలిటీ (ఎస్‌హెచ్‌ఉఎఫ్) (3) వర్షాధార ప్రాంతాల అభివృద్ధి (ర్యాడ్) (4) పరంపరగత్ కృషి వికాస్ యోజన (పీకేవీవై) (5) సబ్ మిషన్ ఆన్ అగ్రికల్చర్ మెకనైజేషన్ (ఎస్ఎంఏఎం) (6) పర్ డ్రాప్ మోర్ క్రాప్ (పీడీఎంసీ) (7) ఆగ్రో ఫారెస్ట్రీ (8) క్రాప్ డైవర్సిఫికేషన్ ప్రోగ్రామ్ (సీడీపీ). ఈ కార్యక్రమాల కింద గోదాముల నిర్మాణం, జల సంరక్షణ నిర్మాణాలు, ప్రాథమిక ప్రదర్శన కేంద్రాల స్థాపన, ట్రాక్టర్లు, పవర్ టిల్లర్లు ఉ డ్రోన్‌ల కొనుగోళ్లు, సమీకృత వ్యవసాయాన్ని ప్రోత్సహించడం, భూసారాన్ని పెంచడం, వ్యవసాయ యంత్రాలను అద్దెకు ఇచ్చే కేంద్రాల ఏర్పాటు వంటి మౌలిక సదుపాయాల మెరుగుదల కోసం ఆ నిధులను ఉపయోగిస్తారు.

రైతుల సంక్షేమం కోసం, పైన పేర్కొన్న పనులను కర్ణాటక రాష్ట్రంలో అమలు చేయడానికి. ఆ రాష్ట్రానికి ఆర్‌కేవీవై కింద 2023-24 సంవత్సరానికి వ్యవసాయం ఉ రైతు సంక్షేమ విభాగం రూ.761.89 కోట్లను కేటాయించిందని శ్రీ శోభా కరంద్లాజే చెప్పారు.

ఇటీవల, 25 జనవరి 2024న, ఆర్‌కేవీవై పథకం కింద కర్ణాటక రాష్ట్రానికి రూ.178.65 కోట్ల అదనపు కేటాయింపులను కూడా వ్యవసాయ శాఖ ఉ రైతు సంక్షేమ విభాగం మంజూరు చేసింది. అవి ఎన్ఎంఏఎం (రూ.120 కోట్లు), భూసార కార్డు (రూ..12 కోట్లు), ఆర్‌కేవీవై - డీపీఆర్ (రూ.46.65 కోట్లు). 2023-24 సంవత్సరానికి ఆర్‌కేవీవై పథకం కింద ప్రారంభ కేటాయింపులు రూ.583.24 కోట్లు కాగా, ఆ మొత్తాన్ని రూ.761.89 కోట్లకు పెంచింది.

ఇప్పటి వరకు, మొత్తం రూ.761.89 కోట్లలో రూ.526.75 కోట్లను కేంద్ర ప్రభుత్వం విడుదల చేసింది. ఇప్పటికే విడుదల చేసిన మొత్తాన్ని కర్ణాటక ప్రభుత్వం వినియోగించిన తర్వాత మిగిలిన మొత్తాన్ని కేంద్ర ప్రభుత్వం మంజూరు చేస్తుంది.

పీఎస్ఎస్ కింద కర్ణాటక రాష్ట్రంలో శనగల సేకరణకు ఆమోదం

మద్దతు ధర పథకం (పీఎస్ఎస్) కింద, రబీ 2023-24 సీజన్‌లో, కర్ణాటక రాష్ట్రం నుంచి గరిష్టంగా 1,39,740 మెట్రిక్ టన్నుల శనగలను క్వింటాల్‌కు రూ.5,440 ఎంఎస్‌పీ వద్ద సేకరించడానికి వ్యవసాయం ఉ రైతు సంక్షేమ విభాగం అనుమతి ఇచ్చిందని కూడా వ్యవసాయం ఉ రైతు సంక్షేమ శాఖ సహాయ మంత్రి వివరించారు.

రూ.1756 కోట్ల పెట్టుబడితో ఏర్పాటు చేస్తున్న 300 మెగావాట్ల బార్సింగ్‌సర్ సోలార్ పవర్ ప్లాంట్

మానవ మూత్రంతో పునరుత్పాదక శక్తితో పాటు బయోఫెర్టిలైజర్ ఉత్పత్తి -ఐఐటీ పాలక్కాడ్‌కి చెందిన పరిశోధకులు అద్భుత ఆవిష్కరణ

పాలక్కాడ్ ఫిబ్రవరి 16 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);: ఐఐటీ పాలక్కాడ్‌కి చెందిన పరిశోధకులు అద్భుత ఆవిష్కరణ చేశారు. మానవ మూత్రంతో పునరుత్పాదక శక్తితో పాటు బయోఫెర్టిలైజర్‌ను ఉత్పత్తి చేసే విధానాన్ని కనిపెట్టారు. మానవ మూత్రాన్ని ఎలక్ట్రోకెమికల్ రిసోర్స్ రికవరీ రియాక్టర్‌లోకి ప్రవేశపెట్టి, ఎలక్ట్రోకెమికల్ రియాక్షన్స్‌కు గురిచేయడం వల్ల విద్యుత్తుతోపాటు బయోఫెర్టిలైజర్స్‌ను ఉత్పత్తి చేయొచ్చని వారు తెలిపారు. సెపరేషన్ అండ్ ప్యూరిఫికేషన్ టెక్నాలజీ అనే ఆన్‌లైన్ జర్నల్‌లో పరిశోధక బృందం తమ ప్రయోగ విశేషాలను ప్రచురించింది. తమ నూతన ఆవిష్కరణపై పేటెంట్ పొందేందుకు వారు దరఖాస్తు చేసుకున్నారు.

రూ.3 లక్షలు లంచం తీసుకుంటూ ఏసీబీకి చిక్కిన హాస్పిటల్ సూపరింటెండెంట్

నల్లగొండ ఫిబ్రవరి 16 (ఎక్స్ ప్రెస్ న్యూస్);: మెడికల్ బిల్లులు చెల్లించడానికి రూ.3లక్షలు లంచం తీసుకుంటూ నల్లగొండ ప్రభుత్వ హాస్పిటల్ సూపరింటెండెంట్ లచ్చునాయక్ ఏసీబీ(ంఅః) అధికారులకు పట్టుబడ్డారు. వివరాల్లోకి వెళ్తే.. మెడికల్ డిస్ట్రిబ్యూటర్ రాపోలు వెంకన్న అనే వ్యక్తికి బిల్లులు చెల్లించేందుకు సూపరింటెండెంట్‌ను కలిశాడు. అందుకు మూడు లక్షలు డిమాండ్ చేశాడు.ఇబాధితుడు చేసేది లేక ఏసీబీ అధికారులను ఆశ్రయించాడు. వారి సూచనల మేరకు శుక్రవారం లచ్చు నాయక్ ఇంట్లో డబ్బులు తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

పథకాల అమలు పురోగతిపై చర్చించేందుకు కార్యదర్శి శ్రీమతి అల్కా ఉపాధ్యాయ అధ్యక్షతన ఈరోజు న్యూ ఢిల్లీలో ప్రాంతీయ సమీక్షా సమావేశం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 16:పశు సంవర్ధక శాఖ మరియు పాడి పరిశ్రమల శాఖ యొక్క కార్యక్రమాలు/పథకాల అమలు పురోగతిని చర్చించడానికి పశు సంవర్ధక మరియు పాడి పరిశ్రమ కార్యదర్శి, శ్రీమతి అల్కా ఉపాధ్యాయ అధ్యక్షతన ఈరోజు న్యూ ఢిల్లీలో ప్రాంతీయ సమీక్షా సమావేశానికి పశ్చిమ రాష్ట్రాలు/యూటీలు గుజరాత్, మహారాష్ట్ర, గోవా, మధ్యప్రదేశ్, దాద్రా మరియు నగర్ హవేలీ మరియు డామన్ మరియు డయ్యూ పశుసంవర్ధక మరియు డెయిరీ డిపార్ట్‌మెంట్ అడిషనల్ చీఫ్ సెక్రటరీ/ప్రిన్సిపల్ సెక్రటరీ/ సెక్రటరీతో పాటు సంబంధిత డైరెక్టర్లు అదనపు కార్యదర్శి, జాయింట్ సెక్రటరీలు, చీఫ్ కంట్రోలర్ ఆఫ్ అకౌంట్స్ మరియు పశుసంవర్ధక మరియు పాడిపరిశ్రమ శాఖ, జీ ఓ ఐ యొక్క ఇతర సీనియర్ అధికారులు హాజరయ్యారు.

సమావేశంలో, శ్రీమతి అల్కా ఉపాధ్యాయ రాష్ట్రీయ గోకుల్ మిషన్, నేషనల్ లైవ్‌స్టాక్ మిషన్, నేషనల్ యానిమల్ డిసీజ్ కంట్రోల్ ప్రోగ్రామ్, డెయిరీ ప్రాసెసింగ్ ఉ కింద ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ డెవలప్‌మెంట్ వంటి అన్ని పశుసంవర్ధక మరియు డెయిరీ పథకాల యొక్క భౌతిక మరియు ఆర్థిక పురోగతిని సమీక్షించారు. పశ్చిమ రాష్ట్రాలు/ యూటీలలో కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న మౌలిక సదుపాయాల అభివృద్ధి నిధి (డీ ఐ ఎఫ్ డీ), డైరీ డెవలప్‌మెంట్ కోసం జాతీయ కార్యక్రమం (ఎన్ పీ డీ డీ), పశు సంవర్ధక మౌలిక సదుపాయాల అభివృద్ధి నిధి (ఏ హెచ్ ఐ డీ ఎఫ్) స్కీమ్‌ల కింద పశ్చిమ రాష్ట్రాలు/ యూటీల వద్ద ఉన్న ఖర్చు చేయని నిల్వలను ఉపయోగించుకోవాల్సిన అవసరాన్ని ఆమె నొక్కిచెప్పారు. 2024-25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన వార్షిక కార్యాచరణ ప్రణాళికలు మరియు డిమాండ్‌లను వెంటనే ఖరారు చేసి కేంద్ర ప్రభుత్వానికి సమర్పించాలని రాష్ట్రాలను ఆదేశించారు.

ఉత్పాదకత సమస్యను పరిష్కరించడం యొక్క ప్రాముఖ్యతను కూడా ఆమె హైలైట్ చేసారు. ముఖ్యంగా వేలు జాతి , సమర్థవంతమైన టీకాలు వేయడం, అలాగే పశుగ్రాస మరియు పశుగ్రాస ఉత్పత్తిని పెంచడం, పాల ఉత్పత్తుల ఎగుమతికి ప్రాధాన్యత ఇవ్వాలని మరియు ఎగుమతులను సులభతరం చేయడానికి వ్యాధి రహిత ప్రాంతాలను అభివృద్ధి చేయడంపై దృష్టి పెట్టాలని ఆమె రాష్ట్రాలకు పిలుపునిచ్చారు.

శ్రీమతి అల్కా ఉపాధ్యాయ పశువుల భీమా యొక్క ప్రాముఖ్యతను నొక్కిచెప్పారు, మెరుగైన ఆరోగ్య సంరక్షణ సేవల కోసం పశుగ్రాస విత్తన ఉత్పత్తి మరియు మౌలిక సదుపాయాల అభివృద్ధిపై రాష్ట్ర ఏ హెచ్ డీ దృష్టి పెట్టాలని ఉద్ఘాటించారు. నేషనల్ లైవ్‌స్టాక్ మిషన్ (ఎన్ఎల్ఎం) మరియు పశుసంవర్ధక మౌలిక సదుపాయాల అభివృద్ధి నిధి (ఎహెచ్ఐడిఎఫ్) కింద ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ డెవలప్‌మెంట్ ప్రయోజనాలను పొందడం ద్వారా పశుసంవర్ధక మరియు పాడిపరిశ్రమ రంగంలో వ్యవస్థాపకతను మరింతగా ప్రోత్సహించాలని ఆమె రాష్ట్రాలను ప్రోత్సహించారు.

పాడి పరిశ్రమను బలోపేతం చేయడానికి పాడి పరిశ్రమ సహకార సంఘాల తో పాటు ఒక వ్యూహాత్మక విధానంగా పాల ఉత్పత్తి కంపెనీల ఏర్పాటు పై ప్రత్యేక దృష్టి నిలపాలని రాష్ట్రాలను కోరారు.

మేడారంలో ఏఐ .. నిఘా నేత్రం మరింత పటిష్టం..

హైదరాబాద్, ఫిబ్రవరి 16:వనదేవతలను దర్శించుకునేందుకు వచ్చేవారికి సకల సౌకర్యాలు కల్పిస్తున్నారు. జాతర ఏర్పాట్లు, అభివృద్ధి పనులు చేపట్టారు. ఇందుకోసం అధికార యంత్రాంగం తీవ్రంగా శ్రమించింది. జాతరలో సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించి మెరుగైన సేవలందించేందుకు పోలీసు శాఖ చర్యలు తీసుకుంది. ఈసారి మేడారంలో కృత్రిమ మేధ (ఆర్టిఫిషి యల్ ఇంటెలిజెన్స్)ను వినియోగించనున్నారు. సమయం వృథా కాకుండా, ఉత్తమ సేవలు అందించేందుకు పోలీసు శాఖ సాంకేతికను వినియోగించుకుంటోంది.

రద్దీ నియంత్రణకు కృత్రిమ మేధను ఉపయోగించనున్నారు. ఎంపిక చేసిన ప్రాంతాల్లో ఈ ప్రత్యేకమైన సాఫ్ట్‌వేర్‌ను కెమెరాల్లో ఇన్‌స్టాలేషన్ చేశారు. వాటిని కంట్రోల్‌రూమ్‌కు అనుసంధానం చేశారు. చదరపు మీటరులో నలుగురు కంటే ఎక్కువగా ఉంటే కంట్రోల్‌రూమ్‌కు సమాచారం అందుతుంది. వెంటనే కంట్రోల్ రూమ్ నుంచి సిబ్బందిని అప్రమత్తం చేసి అక్కడ రద్దీ నియంత్రణకు చర్యలు తీసుకుంటారు. అలాగే క్రౌడ్ కౌంటింగ్ కెమెరాలు అమర్చి ఎంతమంది భక్తులు అమ్మవారిని దర్శించుకున్నారో తెలుసుకునే అవకాశం ఉంటుంది.

జాతరకు వచ్చే వాహనాల సంఖ్యను తెలుసుకునేందుకు ప్రత్యేకంగా ఆటోమేటిక్ నంబర్ ప్లేట్ రికగ్నైజేషన్ (ఏఎన్‌పీఆర్) కెమెరాలను ఏర్పాటు చేశారు. పార్కింగ్ ప్రదేశాల్లో వీటిని అమర్చినట్టు తెలుస్తోంది.

మూడో కన్నుతో నిఘా..

పోలీసు శాఖ ఆధ్వర్యంలో ములుగు పట్టణ శివారు గట్టమ్మ ఆలయం నుంచి పస్రా మీదుగా మేడారం వరకు.. జాతర పరిసరాలు, ప్రధాన కూడళ్లు, గద్దెల ప్రాంగణం, రద్దీ ప్రదేశాలు, పార్కింగ్ స్థలాల్లో మొత్తం 500 సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారు. 24 గంటలు వీటిద్వారా పర్యవేక్షించేందుకు మేడారంలో కమాండ్ కంట్రోల్ రూమ్?ని ఏర్పాటు చేశారు. జాతర పరిసరాల్లో ఎక్కడ ఏం జరుగుతుందో తెలుసుకోవచ్చు. ట్రాఫిక్, దొంగతనాలు, ఘర్షణలు, ప్రమాదాలు ఏం జరిగినా వెంటనే తక్షణ చర్యలు చేపట్టవచ్చు.

డ్రోన్ కెమెరాలు..

గగనతలం నుంచి జాతర పరిస్థితులను అంచనా వేసేందుకు డ్రోన్ కెమెరాలను వినియోగించ నున్నారు. ఇప్పటికే 5 డ్రోన్‌లను అందుబాటులోకి తెచ్చారు. వాటిని ప్రత్యేక సిబ్బందితో జాతరలో ఎగురవేసి ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తారు.

ఎల్ఈడీ తెరలపై ప్రత్యక్ష ప్రసారం

మేడారం జాతర వివరాలను ప్రత్యక్ష ప్రసారం చేసేందుకు పోలీసు శాఖ సన్నాహాలు చేసింది. భారీ ఎల్ఈడీ తెరలను ఏర్పాటు చేసి జాతర విశేషాలను ప్రసారం చేయనుంది. జాతర సమయంలో విపరీతమైన రద్దీతో చిన్నపిల్లలు, వృద్ధులు తప్పిపోతుంటారు. అలా తప్పిపోయిన వారి ఫొటోలను ఈ టీవీ తెరలపై కనిపిచేలా ప్రసారం చేయనున్నారు.

మేడారం జాతర గైడ్ యాప్‌ను కూడా అందుబాటులోకి తెచ్చారు. జాతరకు సంబంధించిన వివరాలు పార్కింగ్ స్థలాలు, మరుగుదొడ్లు, తాగునీరు, వైద్య శిబిరాలు, స్నాన ఘట్టాలు, ఆర్టీసీ బస్టాండు, వసతుల వంటివి ఎక్కడెక్కడ ఉన్నాయనే అంశాలు ఇందులో పొందుపరిచారు. మేడారం ఎలా చేరుకోవాలి. రూట్ వివరాలు, హెల్ప్‌లైన్, ట్రాఫిక్, తదితర సమాచారం కూడా ఉండనుంది. త్వరలోనే ఈ యాప్‌ను విడుదల చేయనున్నట్టు తెలుస్తోంది. అందుబాటులో వచ్చిన నూతన టెక్నాలజీని జాతర విజయవంతానికి ఉపయోగించుకునేందుకు పోలీసు శాఖ రెడీ అయ్యింది.

పిసిసీ వర్కింగ్ ప్రెసిడెంట్ సంగారెడ్డి మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డిని కలిసిన నీలం మధు ముదిరాజ్.

సంగారెడ్డి, ఫిబ్రవరి 16: (నేటినిజం ప్రతినిధి):కాంగ్రెస్ పార్టీ లో చేరబోతున్న నీలం మధు ముదిరాజ్ బుధవారం పిసిసీ వర్కింగ్ ప్రెసిడెంట్ సంగారెడ్డి మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి గారిని మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ నెల 15 గురువారం నాడు కాంగ్రెస్ పార్టీ లో చేరుతున్న సందర్భంగా ఆశీస్సులు తీసుకున్నారు. ఈ సంధర్భంగా జగ్గారెడ్డి గారిని ఘనంగా సత్కరించారు. అనంతరం జగ్గారెడ్డి గారు మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికలకు ముందు నీలం మధు కాంగ్రెస్ లోకి రావడం పార్టీ కి లాభదాయకమన్నారు. పార్టీ బలోపేతం కోసం కలిసిపనిచేయలని సూచించారు. నీలం మధు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ లో అందరితో కలుపుగోలుగా పనిచేస్తూ పార్టీ అభివృద్ధి కోసం కృషి చేస్తానన్నారు. మెదక్ పార్లమెంటు పరిధిలో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురవేయడమే లక్ష్యంగా శక్తి వంచన లేకుండా పని చేస్తానన్నారు.

మానసిక ఆరోగ్యం- రాష్ట్రాలు/కేంద్రపాలిత ప్రాంతాల అనుభవాలు పై జాతీయ వర్క్ షాప్ ను ప్రారంభించిన నీతి ఆయోగ్ సభ్యుడు డాక్టర్ వి కె పాల్

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 16:మానసిక ఆరోగ్యంపై రెండు రోజుల జాతీయ వర్క్ షాప్ ను నీతి ఆయోగ్ సభ్యుడు (ఆరోగ్యం) డాక్టర్ వి కె పాల్ ఈ రోజు ఢిల్లీలో ప్రారంభించారు. దేశంలో మానసిక ఆరోగ్య సవాళ్లను పరిష్కరించే దిశగా ఒక ముఖ్యమైన అడుగును సూచిస్తూ టెలీమానస్ కోసం మెంటరింగ్ సంస్థలతో పాటు అన్ని రాష్ట్రాలకు చెందిన సీనియర్ అధికారులను ఏకతాటిపైకి తీసుకురావడమే ఈ వర్క్ షాప్ లక్ష్యం. వికలాంగుల సాధికారత శాఖ కార్యదర్శి డాక్టర్ రాజేష్ అగర్వాల్ కూడా ఇందులో పాల్గొన్నారు.

ఈ సందర్భంగా డాక్టర్ పాల్ మాట్లాడుతూ, కిరణ్ మెంటల్ హెల్త్ రిహాబిలిటేషన్ హెల్ప్ లైన్ ను టెలీమానస్ లో విలీనం చేస్తున్నట్లు ప్రకటించారు. కిరణ్ మెంటల్ హెల్త్ రిహాబిలిటేషన్ హెల్ప్. లైన్ 2020 సెప్టెంబర్ లో నేషనల్ టెలీ మెంటల్ హెల్త్ హెల్ప్ లైన్- టెలీ మానస్ తో ప్రారంభమైనప్పటి నుండి 1,27,390 మందికి సేవలు అందించింది. 2022 అక్టోబర్ 10 న ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సవం సందర్భంగా ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ ప్రారంభించిన టెలీ-మానస్, సేవ కోరుకునేవారి సంఖ్య విపరీతంగా పెరిగింది అప్పటి నుండి 6,75,000 కాల్స్ ను నిర్వహించింది. ఈ రెండింటి మధ్య విలీనం వనరుల పూర్తి స్థాయి వినియోగం , సేవా నాణ్యతను పెంచడం , విలీన ప్రక్రియ గురించి నిరంతర పరివర్తన, విస్తృతమైన ప్రజా అవగాహనను పెంపొందించడం ద్వారా భారతదేశంలో మానసిక ఆరోగ్య మద్దతు కోసం పెరుగుతున్న డిమాండ్ ను పరిష్కరించడం లక్ష్యంగా పెట్టుకుంది. వచ్చే మూడు నెలల పాటు కిరణ్ నుంచి వచ్చే కాల్స్ ను టెలీమానస్ కు మళ్లించి, చివరికి మొదటి హెల్ప్ లైన్ ను దశలవారీగా నిలిపివేయనున్నారు.

కిరణ్ మెంటల్ హెల్త్ రిహాబిలిటేషన్ హెల్ప్ లైన్ ను టెలీమానస్ లో విలీనం చేయడం వల్ల భారం తగ్గుతుందని, సంబంధిత వ్యక్తులకు సులభంగా చేరడానికి దోహదపడుతుందని డాక్టర్ పాల్ అన్నారు.

ఈ సందర్భంగా డాక్టర్ వికె పాల్ మాట్లాడుతూ, వర్క్ షాప్ ద్వారా రెండు రోజుల వ్యవధిలో భాగస్వాములందరినీ ఒకే వేదికపైకి తీసుకురావడం ద్వారా మానసిక ఆరోగ్య సంరక్షణ దిశగా భారతదేశ నిబద్ధతను పునరుద్ఘాటించారు. ఈ వర్క్ షాప్ అన్ని రంగాల నుండి ఉత్తమమైన ఆలోచనలు, అభ్యాసాలను వెలికితీస్తుందని, దేశంలో మానసిక ఆరోగ్య సమస్యలకు సంబంధించి బలమైన ఆరోగ్య సంరక్షణ వ్యవస్థను రూపొందించడంలో సహాయపడుతుందని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. ఆరోగ్య సంరక్షణ నిపుణులను, ముఖ్యంగా ఫ్రంట్ లైన్ హెల్త్ కేర్ వర్కర్ల ను ప్రశంసించిన ఆయన, "దేశవ్యాప్తంగా బాగా అభివృద్ధి చెందిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల నెట్‌వర్క్, ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ ద్వారా మానసిక ఆరోగ్య సంబంధిత సమస్యలను పరిష్కరించే మార్గాలను కనుగొనడంలో ఈ వర్క్ షాప్ సహాయపడుతుంది" అని అన్నారు. "ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ బలమైన వ్యవస్థ కీలక పాత్ర పోషిస్తుంది. దేశవ్యాప్తంగా అందరికీ చేరుకోవడంలో సహాయపడుతుంది" అని ఆయన అన్నారు.

భారతదేశాన్ని ఆరోగ్యవంతమైన దేశంగా మార్చే ప్రయోజనాల కోసం 'జన్ ఆందోళన్' రూపంలో మానసిక ఆరోగ్య సమస్యలపై అందరూ కలిసి రావాలని ఆయన కోరారు. ప్రభుత్వం, కమ్యూనిటీ, ఎన్ జి ఒ , వ్యక్తులు మొదలైన వారెవరైనా ఈ లక్ష్యం కోసం భాగస్వాములు కావాలి, అప్పుడు ఈ లక్ష్యాన్ని గెలుచుకోవచ్చు" అని ఆయన అన్నారు.

దివ్యాంగుల సాధికారత శాఖ కార్యదర్శి డాక్టర్ రాజేష్ అగర్వాల్ మాట్లాడుతూ, ప్రత్యేక విద్య, చికిత్సతో సరైన సంరక్షణతో సహా వినూత్న మార్గాలు పిల్లలకు సంబంధించిన మానసిక ఆరోగ్య సమస్యలను పరిష్కరించడంలో సహాయపడతాయని అన్నారు. కిరణ్ హెల్ప్ లైన్ ను నకాలంలో టెలీమానస్ తో అనుసంధానం చేసినందుకు కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

ఈ సందర్భంగా లీగల్ ఎయిడ్ ప్రొవైడర్స్ , కేర్ గివర్స్ అండ్ రిఫరెన్స్ , సెంట్రల్ మెంటల్ హెల్త్ అథారిటీకి చెందిన మెంటల్ హెల్త్ కేర్ ప్రొఫెషనల్స్ కోసం ట్రైనింగ్ మాన్యువల్ ఫర్ ఇంప్లిమెంటేషన్ ఆఫ్ మెంటల్ హెల్త్ కేర్ యాక్ట్ 2017 అమలు కోసం మూడు మాన్యువల్స్ ను విడుదల చేశారు. మెంటల్ హెల్త్ కేర్ యాక్ట్, 2017 సంక్లిష్టతలను సరళీకృతం చేయడానికి ఉద్దేశించిన ఒక ముఖ్యమైన వనరుగా ఈ మాన్యువల్స్ ఉపయోగపడతాయి. ఈ మాన్యువల్స్ ను లీగల్ ఎయిడ్ ప్రొవైడర్లు, మానసిక ఆరోగ్య అభ్యాసకులు, సంరక్షకుల కోసం రూపొందించారు. ఇంకా భారతదేశంలో మానసిక ఆరోగ్య సంరక్షణ చుట్టూ ఉన్న చట్టపరమైన ఫ్రేమ్వర్క్ ను నావిగేట్ చేయడంపై సమగ్ర మార్గదర్శకత్వాన్ని అందిస్తాయి.

రెండు రోజుల వర్క్ షాప్ పాలసీ సమీక్షలు, మానసిక వికాస (మైండ్ ఫుల్ నెస్) సెషన్లు, ప్రైమరీ, సెకండరీ హెల్త్ కేర్ లో మానసిక ఆరోగ్యం ఏకీకరణ, గ్లోబల్ బెస్ట్ ప్రాక్టీస్ మోడల్స్, మానసిక ఆరోగ్య అక్షరాస్యతను పెంపొందించడం, నవాళ్లు, టెలీమానస్ ముందుకు సాగే మార్గం, మెంటరింగ్ ఇన్స్టిట్యూట్ల పాత్ర వంటి పలు అంశాలపై అనేక సదస్సులతో కూడుకొని ఉంది. ఈ వర్క్ షాప్ లో ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ, ప్రపంచ ఆరోగ్య సంస్థకు చెందిన నిపుణులు నిర్వహించే ప్యానెల్ చర్చలు ఉంటాయి, మానసిక ఆరోగ్య సంరక్షణలో అంతర్దృష్టులు, అనుభవాలు, ఉత్తమ పద్ధతులను పంచుకోవడానికి ఒక వేదికను అందిస్తుంది.

శ్రీమతి ఎల్ ఎస్ చాంగ్సన్, అదనపు కార్యదర్శి, మిషన్ డైరెక్టర్, ఎం ఒ హెచ్ ఎఫ్ డబ్ల్యూ ; ఇంద్రాణి కౌశల్, ఆర్థిక సలహాదారు, ఎం ఒ హెచ్ ఎఫ్ డబ్ల్యూ; భారత్ లో డబ్ల్యూ హెచ్ ఒ ప్రతినిధి డాక్టర్ రోదెరికో హెచ్ ఆఫ్రిన్ ;

డాక్టర్ బీఎన్ గంగాధర్, చైర్మన్, నేషనల్ మెడికల్ కౌన్సిల్; నిమ్హాన్స్ డైరెక్టర్ డాక్టర్ ప్రతిమామూర్తి; కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ, రాష్ట్రాలు/ కేంద్రపాలిత ప్రాంతాలకు చెందిన సీనియర్ అధికారులు, మానసిక ఆరోగ్య రంగ నిపుణులు ఈ సదస్సు కు హాజరయ్యారు.

సత్యనారాయణ గౌడ్‌పై చేసిన ఆరోపణలు వాస్తవాలు

- తెలంగాణ ఉద్యోగుల సంఘం ఐపిఎం రాష్ట్ర అధ్యక్షుడు జి మహేష్ కుమార్

హైదరాబాద్ ఫిబ్రవరి 16 (ఎక్స్ ప్రెస్ న్యూ స్); ఎం.సత్యనారాయణ గౌడ్ పై చేసిన ఆరోపణలు వాస్తవాలని తెలంగాణ ఉద్యోగుల సంఘం ఐపిఎం రాష్ట్ర అధ్యక్షుడు జి మహేష్ కుమార్ ముదిరాజ్ అన్నారు.

శుక్రవారం సంఘం కార్యాలయం లో మీడియా తో మాట్లాడుతూ ఎం సత్యనారాయణ గౌడ్ అటెండర్ నుంచి డైరెక్టర్ అయ్యాడా, లేదా అటెండర్ నుంచి డైరెక్టర్ వరకు యజమాయిషు పెత్తనం ఎదగడం చూసి ఓరుస్తలేమ, మోటార్ సైకిల్ నుండి ఇన్నోవా కార్ వరకు తిరుగుతున్నావని ఎదగడం చూసి ఓర్వలేకపోయానా, టెక్నికల్ అసిస్టెంట్ అయ్యుండి డ్రెస్ కోడ్ ఆప్రాసన్ వున్న పోస్టు టి ఎన్ జి ఓస్ లో అర్హత లేని ఎదుగుదల చూసి ఓర్వలేకపోయామ అటెండర్ నుండి టెక్నికల్ అసిస్టెంట్, మరియు డాక్టర్ అయినందుకు ఓర్వలేకపోయమ, టెక్నికల్ అసిస్టెంట్ పోస్ట్ ఉండి టీఎన్జీవోస్ లో అర్హత లేకున్నా చాలామణి అవుతున్నావని ఎదుగుదల చూసి ఓర్వలేకపోయామ, ఉద్యోగం కు రాకుండా జీతం తీసుకున్నావని ఎదుగుదల చూసి ఓర్వలేకపోయామ, నీ క్వాలిఫికేషన్ టెన్త్(10బిష్ట)క్లాస్ అయ్యుండి, ఐపిఎం కాలేజీలో డిగ్రీ, బి.ఎస్.ఎయనీ.ఎల్.టి. విద్యార్థులకు తిరి మరియు ప్రాక్టికల్ క్లాసెస్ చెప్తున్నందుకు ఓరుస్తలేమా, డి ఎం ఎల్ టి విద్యార్థులకు తీరి మరియు ప్రాక్టికల్ క్లాస్ చెప్తున్నందుకు ఎదగడం చూసి ఓరుస్తలేమా, టెక్నికల్ అసిస్టెంట్ బీటీఎన్జీవోస్ అధ్యక్షుడుగా అర్హత లేకున్నా కొనసాగుతున్నవని ఎదుగుదల చూసి ఓర్వలేకపోయామా ఐపీఎం టి ఎన్ జీ ఓస్ యూనిట్ ప్రెసిడెంట్ ఎం శ్రీనివాస్ రావు, జూనియర్ అనలిస్ట్ టెక్నికల్ పోస్ట్ టీఎన్జీవో లో అర్హత లేకున్నా చలామణి అవుతున్నావు, టి ఎన్ జీ వోస్ మినిస్ట్రియల్ సర్వీస్ వాళు మాత్రమే నాయకులుగా ఉంటారు టెక్నికల్ పోస్ట్ వాళ్లు ట్రేడ్ యూనియన్లకు పరిమితం టి ఎన్ జి ఓస్ అసోసియేట్ ప్రెసిడెంట్ మరియు ఐపిఎం యూనిట్ ప్రెసిడెంట్ టెక్నికల్ పోస్ట్ కాబట్టి వాళ్ళని రద్దు చేయాలని టీఎన్జీవో మారం జగదీశ్వర్ విజ్ఞప్తి చేసారు.

సత్యనారాయణ గౌడ్ ఉద్యోగం రాకుండా జీతం తీసుకుటూ అతనికి సహకరిస్తున్న ఐపిఎం టీఎన్జీవోస్ యూనిట్ అధ్యక్షుడు మరియు అందులో ఉన్న మిగతా ఆఫీస్ బేరర్స్ అందరి పై కఠిన చర్య తీసుకోవాలని జి మహేష్ కుమార్ ముదిరాజ్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసారు.

కమిషన్లతో జేబులు నింపుకున్నారు తప్ప ప్రజలకు సరైన సౌకర్యాలు కల్పించలేదు

-చౌరస్తాల సుందరీకరణ పేరుతో స్మార్ట్ సిటీ నిధులను ప్రణాళిక లేకుండా ఇష్టారాజ్యంగా ఖర్చు చేసి కరీంనగర్ను విశ్వనగరం చేస్తామని పరువు తీశారు

-నాటి బిఆర్ఎస్ పార్టీ పాలకులు.. అధికారులు.. కాంట్రాక్టర్ల నుండి డబ్బులను రికవరీ చేయాలి

-బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు మాజీ డిప్యూటీ మేయర్ గుగ్గిల్లపు రమేష్ డిమాండ్

కరీంనగర్, ఫిబ్రవరి 16: (నేటినిజం ప్రతినిధి) చౌరస్తాల సుందరీకరణ పేరుతో స్మార్ట్ సిటీ నిధులను ప్రణాళిక లేకుండా ఇష్టారాజ్యంగా ఖర్చు చేసి కమిషన్లతో జేబులు నింపుకున్నారు తప్ప ప్రజలకు మెరుగైన వసతులు కల్పించడంలో నాటి బీఆర్ఎస్ పాలకులు ఘోరంగా విఫలమయ్యారని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు మాజీ డిప్యూటీ మేయర్ గుగ్గిల్లపు రమేష్ ఆరోపించారు. శుక్రవారం ఒక పత్రిక ప్రకటనలో రమేష్ ఈ విధంగా పేర్కొన్నారు. నగరంలోని మారుతీ నగర్ పడవ చౌరస్తాను. కేబుల్ బ్రిడ్జి బైపాస్ రోడ్డు చౌరస్తాను. అశాస్త్రీయంగా ప్రణాళిక లేకుండా నిర్మాణాలు చేసి జేబులు నింపుకున్నారు తప్ప ప్రజలకు సరైన వసతులు కల్పించలేదని ప్రజా సౌకర్యం కోసం ప్రజా రవాణా కోసం ఇలాంటి ఆలోచన లేకుండా నిర్మాణాలు చేస్తే నేడు ప్రజల ప్రాణాలు గాలిలో కలుసుకున్నాయని ఎందుకు నాటి బీఆర్ఎస్ పాలకులు బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. కరీంనగర్ నగరాన్ని విశ్వ నగరం చేస్తామని చెప్పి ప్రజల జీవన ప్రమాణాలను మెరుగు పరుస్తామని చెప్పిన నాటి బీఆర్ఎస్ పార్టీ మంత్రిగా ఉన్న గంగుల కమలాకర్ నేడు బైపాస్ రోడ్ కేబుల్ బ్రిడ్జి ఇది చౌరస్తాలో రెండు పెద్ద ప్రమాదాలు జరిగాయని ఇప్పుడు తాను ఏం సమాధానం చెబుతారని మొహం ఎక్కడ పెట్టుకుని మాట్లాడతారని ప్రశ్నించారు. కరీంనగర్ విశ్వ నగరం కాదు కదా ప్రజల ప్రాణాలకు రక్షణ లేకుండా పోతుందని కరీంనగర్ స్మార్ట్ సిటీ అంటే పైన పటారం లోన లొటారం అన్న చందంగా మారిందని ఎద్దేవా చేశారు.

చౌరస్తాలను అశాస్త్రీయంగా ప్రణాళిక లేకుండా నిర్మించి ప్రజల ప్రాణాలను బలిగొంటున్న బాధ్యులైనటువంటి నాటి బీఆర్ఎస్ పాలకుల నుండి మున్సిపల్ అధికారుల నుండి కాంట్రాక్టర్ల నుండి డబ్బులను రికవరీ చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. చౌరస్తాల సుందరీకరణ పేరుతో లక్షలాది ప్రజాధనం దుర్వినియోగం చేసిన నాటి టిఆర్ఎస్ పాలకులపై అధికారులపై కాంట్రాక్టర్లపై కాంగ్రెస్ ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే విజిలెన్స్ విచారణ జరిపించాలని కోరారు. స్మార్ట్ సిటీ నిధులను చౌరస్తాల సుందరీకరణ పేరుతో దుర్వినియోగం చేస్తున్నారని ఆశాస్త్రీయమైన అసంబద్ధమైన నిర్మాణాలు చేస్తున్నారని నాడు బిజెపి పార్టీ గొంతెత్తి నినాదించి ఆందోళన కార్యక్రమాలు చేపడితే నాటి పాలకులు పెడచెవిన పెట్టారని అధికారులు పట్టించుకోలేదని గుర్తు చేశారు. తక్షణమే నాటి పాలకుల నుండి అధికారుల నుండి డబ్బులు రికవరీ చేయాలని బాధ్యులైనటువంటి పాలకులపై అధికారులపై కాంట్రాక్టర్లపై తక్షణమే క్రిమినల్ కేసు నమోదు చేసి చర్యలు తీసుకోవాలని లేని పక్షంలో బిజెపి పార్టీ పెద్ద ఎత్తున ఆందోళనలకు శ్రీకారం చుడుతుందని హెచ్చరించారు.

సబ్జెక్టు,సామాజిక స్థితిగతులపై సెమినార్ విజయవంతం

- సెమినార్..విద్యార్థినుల జ్ఞానాన్ని పెంపొందించును

- జూమ్ మీటింగ్ ద్వారా కళాశాల వారిని అభినందించిన తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల డిగ్రీ కళాశాలల జాయింట్ సెక్రెటరీ డాక్టర్ జి.నిరూప

ఖమ్మం, ఫిబ్రవరి 16:(నేటినిజం ప్రతినిధి): గత రెండు రోజులుగా తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాల ఖమ్మం నందు సబ్జెక్టు, సామాజిక స్థితిగతులు తదితర అంశాలపై వివిధ యూనివర్సిటీల నుండి వచ్చిన ప్రొఫెసర్స్ ద్వారా విద్యార్థినులకు సబ్జెక్ట్ ప్రజెంటేషన్ తో పాటు సామాజిక విలువలు, ఉన్నత చదువులు, ఉద్యోగ, ఆర్థిక స్థితిగతులకు దోహదపడే విధంగా సెమినార్స్ నిర్వహించినందుకు గానూ గురుకుల డిగ్రీ కళాశాల వారిని అభినందిస్తున్నట్లు తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల డిగ్రీ కళాశాలల జాయింట్ సెక్రెటరీ డాక్టర్ జి. నిరూప పేర్కొన్నారు. గురుకుల మహిళ డిగ్రీ కళాశాలలో.. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బోయిన ఝాన్సీరాణి అధ్యక్షతన గురు, శుక్రవారాల్లో నిర్వహించిన రెండు రోజుల సెమినార్ విజయవంతంగా ముగిసింది. రెండవ రోజు శుక్రవారం జరిగిన సెమినార్లో నేషనల్ సంస్కృతి యూనివర్సిటీ తిరుపతి నుండి డాక్టర్ ఎ. చందూలాల్ 'ప్రొపగేషన్ వేవ్స్', ఎస్ఆర్ అండ్ బిజీఎన్ఆర్ ఖమ్మం నుండి డాక్టర్ వి. సాంబశివరావు ఇంట్రడక్షన్ ఆఫ్ ఫిక్స్ పాయింట్ తీరం', కాకతీయ యూనివర్సిటీ స్టాటిస్టిక్స్ డిపార్ట్మెంట్ నుండి డాక్టర్ జె. శ్రీనివాస్ స్టాటిస్టిక్స్ చదవడం వల్ల విద్యార్థులకు కలిగే ప్రయోజనాలు, ఉద్యోగ అవకాశాల గురించి మంచి ప్రజెంటేషన్ చేశారు. ఇలా రిజిస్ట్రేషన్ చేసుకున్న అధ్యాపకులు, విద్యార్థులు పేపర్ ప్రజెంటేషన్ చేశారు. గురుకుల డిగ్రీ కళాశాలల ఓ.ఎస్.డి డాక్టర్ ఆర్. యశోలత విచ్చేసి ఇంత మంచి నేషనల్ సెమినార్స్ ను కళాశాల వారు పట్టుదలతో నిర్వహించడం విద్యార్థుల కు ఎంతో ఉపయోగకరమని, ఇలాంటి కార్యక్రమాలు మును ముందు మరెన్నో నిర్వహించాలని సెమినార్స్ డైరెక్టర్ కె. కల్పన, కన్వీనర్ డాక్టర్ జె. మంజుల, వైస్ ప్రిన్సిపాల్ జె. శ్రీలక్ష్మి, అధ్యాపక బృందాన్ని, విద్యార్థినులను అభినందించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు అరుణ, రాధిక, దారిక గుప్త, సునీత, అమీనా, వీరలక్ష్మి, ఉషారాణి, రజిత, లీల, రేఖ, నిర్మలదీప, శాంతి, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు

ఆటో కార్మికులను ప్రభుత్వం ఆదుకోవాలి

-వేములవాడ డివిజన్ ఆటో యూనియన్ అధ్యక్షులు బత్తుల దేవరాజు

రాజన్న సిరిసిల్ల, ఫిబ్రవరి 16:(నేటినిజం ప్రతినిధి): వేములవాడ పట్టణంలో శుక్రవారం ఆటో కార్మికులు బంద్ చేపట్టారు. ఈ సందర్భంగా ఆటో యూనియన్ అధ్యక్షులు బత్తుల దేవరాజు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన మహాలక్ష్మి పథకం వల్ల ఆర్టీసి బస్సులలో మహిళలకు ఉచిత ప్రయాణం వలన ఆటో కార్మికులకు తీవ్ర నష్టం వాటిల్లుతున్నందన్నారు. ఆటో కార్మికులను ఆదుకోవాలని, ఆటో కార్మికుల పొట్ట కొట్టవద్దని రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వానికి విన్నవించారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన హిట్ అండ్ రన్ చట్టాన్ని రద్దు చేసి, ఆటో డ్రైవర్లను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆయు త పెల్లి కిట్టయ్య, మెట్ పల్లి రా జు, సయ్యద్ ఉమర్, షేక్ రఫిక్, అంజాద్ పాషా, షేక్ కలీం తదితరులు పాల్గొన్నారు.

మహిళలు, చిన్నారుల సంరక్షణే పోలీసుల ప్రధాన ధ్యేయం

- జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్

రాజన్న సిరిసిల్ల, ఫిబ్రవరి 16:(నేటినిజం ప్రతినిధి): మహిళ భద్రతకు భరోసనిస్తూ, బాధిత మహిళలను, పిల్లలను హక్కున చేర్చుకొని, కొండంత ధైర్యానిస్తూ, భరోసా సెంటర్ ద్వారా మహిళల, పిల్లల సమస్యలకు తక్షణ పరిష్కారం చూపడమే లక్ష్యంగా భరోసా సెంటర్ సేవలు అందిస్తుందని జిల్లా ఎస్పీ అఖిల్ మాహాజన్ అన్నారు. మహిళ లు,చిన్నారుల రక్షణ కోసం తెలంగాణ రాష్ట్ర పోలీసు శాఖ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భరోసా కేంద్రాల ఏర్పాటులో భాగంగా శుక్రవారం జిల్లా కేంద్ర ంలోని శ్రీనగర్ కాలనిలో ఏర్పాటు చేసిన భరోసా కేంద్రాన్ని ట్రైనీ ఐపీఎస్ రాహుల్ రెడ్డి, అదనపు ఎస్పీ చంద్రయ్య, భరోసా కేంద్రం సిబ్బంది తో కలసి జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ

మహిళ భద్రతకు భరోసనిస్తూ, బాధిత మహిళలను, పిల్లలను హక్కున చేర్చుకొని, కొండంత ధైర్యానిస్తూ, భరోసా సెంటర్ ద్వారా మహిళల, పిల్లల సమస్యలకు తక్షణ పరిష్కారం చూపడం జరుగుతుందన్నారు. భరోసా సెంటర్ ద్వారా వివిధ పోలీస్ స్టేషన్లలో నమోదైన పోక్సో మరియు అత్యాచార కేసులలో కౌన్సిలింగ్ నిర్వహించడంతో పాటు సీడబ్లిసీ ద్వారా భాదిత మహిళలకు షెల్టర్ కల్పించడం జరుగుతుందన్నారు. పోలీసు స్టేషన్లో కేసు నమోదు మొదలుకొని, చివరివరకు అన్ని తానై వెన్నంటి వుంటూ బాధిత మహిళలకు అండగా నిలుస్తున్నారు అన్నారు. ఈ చట్టాలన్నీ పోక్సో చట్టం మరియు పిల్లల చట్టాలకు అనుగుణంగా తీర్చిదిద్దడం జరిగిందన్నారు.బాధితులకు భరోసా సెంటర్ అండగా ఉంటుందని వేదింపులు, హత్యాచారం, బాధిత మహిళలకు, పిల్లకు ఒకే చోట మెడికల్, న్యాయసలహా, వైద్యం, కౌన్సిలింగ్, సైకాలజిస్ట్ ఇలా అన్ని సౌకర్యాలు ఒకే చోట కల్పిస్తూ రాష్ట్ర పోలీసు మహిళ అండ్ చెల్డ్ వెల్ఫేర్ అధ్వర్యంలో బరోసా సెంటర్ ను ఏర్పాటు చేయడం జరిగినది అని అన్నారు.మహిళలు మరియు పిల్లల పై జరిగే నేరాలను ,హింసను తగ్గించడమే ఈ కేంద్రం యొక్క ప్రధాన లక్ష్యం అని కావున మహిళలు,యువతులు,బాలికలకు అన్యాయానికి గురైనప్పుడు భయపడొద్దని, ధైర్యంగా ముందుకు వచ్చి ఫిర్యాదు చేస్తే నిందితులపై కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డిఎస్పీ ఉదయ్ రెడ్డి, సిఐ రఘుపతి, ఆర్ఐ యాదగిరి, భరోసా సెంటర్ రిసేపనిస్ట్ మల్లీశ్వరి, సపోర్ట్ పర్సన్ అనంత, షీ టీమ్ ఏఎస్ఐ ప్రమీల, సిబ్బంది పాల్గొన్నారు.

అనంతసాగర్ సరస్వతీ మాత సన్నిధిలో కూచిపూడి ప్రదర్శన

రాజన్న సిరిసిల్ల, ఫిబ్రవరి 16:(నేటినిజం ప్రతినిధి): సిద్దిపేట జిల్లాలోని అనంతసాగర్ సరస్వతీ మాత సన్నిధిలో శ్రీ లంబోదర కల్చరల్ అకాడమి, శ్రీ విఘ్నరాజ కూచిపూడి అకాడమి ఆధ్వర్యంలో వసంత పంచమి సందర్భంగా 108 మంది చిన్నారులతో కూచిపూడి నృత్య ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా బ్రహ్మశ్రీ అష్టకాల నరసింహ రామశర్మ రచించిన శ్రీ సరస్వతీ స్తోత్రముపై డివోష్నల్, స్పిరిచ్వల్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్, ఫ్యూచర్ స్టార్ బుక్ ఆఫ్ రికార్డ్ 108 మంది చిన్నారులచే బృంద నాట్య ప్రదర్శింపజేశారు. ఈ కార్యక్రమానికి జర్నలిస్ట్ లయన్ డా.కెవి రమణా రావు, కో-ఆర్డినేటర్ డివోష్నల్, స్పిరిచ్వల్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్, జాతీయ, అంతర్జాతీయ ప్రపంచ రికార్డు సంస్థ వారు విచ్చేసి బృందనాట్య ప్రదర్శనపై రికార్డు నమోదు అయినట్టు తెలియజేశారు. డివోష్నల్ ఆనీడ్ స్పిరిచ్వల్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్ 2024, ఫ్యూచర్ స్టార్ బుక్ ఆఫ్ రికార్డ్ లో హోల్డర్లు లాగా పేర్లు నమోదు అయినట్టు తెలిపారు . శ్రీ లంబోదర కల్చరల్ అకాడమీ వ్యవస్థాపక అధ్యక్షులు నాట్య విజ్ఞాన్ డా.కళా అశోక్ నక్క, శ్రీ విఘ్నరాజ కూచిపూడి అకాడమీ వ్యవస్థాపక అధ్యక్షురాలు నాట్య విజ్ఞాన్ డా.మౌనిక గోనే, ధర్మాధికారి బ్రహ్మశ్రీ అష్టకాల విద్యా మనోహర్ శర్మ, శ్రీ లంబోదర కల్చరల్ అకాడమీ గౌరవ సలహాదారులు శివ్వా శివకుమార్, బాల నాట్య మయూరి ఫ్యూచర్ స్టార్ బుక్ ఆఫ్ రికార్డ్ హోల్డర్ శివ్వ శ్రేయలకు విశిష్ట అతిథులుగా విచ్చేసిన కెవి రమణా రావు డివోష్నల్, స్పిరిచ్వల్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్ కో ఆర్డినేటర్, డా.రాధా మోహన్ ముంబయి, మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్ నిర్వాహకులు డా. మధుమహేష్ ల చేతుల మీదుగా రికార్డ్ హోల్డర్ లకు, నాట్య గురువులకు, చిన్నారులకు ప్రశంసపత్రాలు, జ్ఞాపికలు అందజేశారు. ఈ కార్యక్రమంలో నాట్య గురువులు బ్రమరాంబ, రమామల్లిక, డా. సీతారత్నం యమున, రజిత, అనిత, కస్తూరి సుమన్, నవనీత, కళా శారద, శ్రీ విద్య, మృణాళిని, భవానీ, చైత్ర, రవళి, చిన్నారుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

తాళ్ళపల్లి పెళ్ళి వేడుక కార్యక్రమంలో పాల్గొన్న వైరా ఆత్మ కమిటీ చైర్మన్



ఖమ్మం, ఫిబ్రవరి 16:(నేటినిజం ప్రతినిధి): కొణిజర్ల మండల సిపిఎం పార్టీ మండల కార్యదర్శి తాళ్ళపల్లి కృష్ణ అన్న కుమారుడు గౌతమ్ గౌడ్-అనూష నూతన దంపతుల వివాహ మహోత్సవ కార్యక్రమం గార్ల మండలం ఏవిఆర్ ఫంక్షన్ హాల్ నందు పాల్గొని వధూవరులను ఆశీర్వదించిన వైరా నియోజకవర్గ ఆత్మ కమిటీ చైర్మన్ కోసూరి శ్రీనివాసరావు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కొనకంచి మోషే, నల్లమోతు లక్ష్మయ్య, గునిగంటి లక్ష్మీనారాయణ, పొట్లపల్లి హసేన్, పెరిక శ్రీను, రామారావు, తదితరులు పాల్గొన్నారు.

శాసన మండలి డిప్యూటీ చైర్మన్కు బీఆర్ఎస్ నేతల స్వాగతం

వేములవాడ, ఫిబ్రవరి 16: వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దర్శనానికి శుక్రవారం విచ్చేసిన శాసన మండలి డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాష్ కి బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా శాసన మండలి డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాష్ ను శాలువాతో సన్మానించారు. వారి వెంట కౌన్సిలర్ నిమ్మశెట్టి విజయ్, వెంగల శ్రీకాంత్ గౌడ్, యామ తిరుపతి, పోతు అనిల్, విజయ్ యాదవ్, పొన్నం శ్రీధర్ గౌడ్ తదితరులు ఉన్నారు.

తెలంగాణలో చేతులు కలుపనున్న బీజేపీ-బీఆర్ఎస్..?

హైదరాబాద్, ఫిబ్రవరి 16 (ఎక్స్ ప్రెస్ న్యూస్);: తెలంగాణలో బీజేపీ-బీఆర్ఎస్ చేతులు కలపబోతున్నాయా? సార్వత్రిక ఎన్నికల్లో రెండు పార్టీలు కలిసి పోటీ చేయనున్నాయా? బీజేపీతో పొత్తుకు సంబంధించి గులాబీ దళపతి కేసీఆర్ ఇప్పటికే ఇండికేషన్స్ ఇచ్చారా? అంటే.. పొలిటికల్ సర్కిల్లో అవుననే సమాధానం బలంగా వినిపిస్తోంది. గత కొద్ది రోజులుగా బీఆర్ఎస్-బీజేపీ పొత్తు వ్యవహారంపై తెలంగాణలో హాట్ హాట్ డిస్కషన్ నడుస్తోంది. గులాబీ పార్టీ కీలక నేతలు సైతం ఇదే విషయంపై తమ కేడర్కు ఇండికేషన్స్ ఇస్తున్నారట. దీంతో ఎన్నికల ముంగిట.. ఈ అంశం ప్రధానాంశంగా మారింది. మరి ఈ పొత్తు వ్యవహారంలో ఎంత విషయం ఉందో తెలుసుకుంటే..

ఇండికేషన్స్ ఇచ్చారా?

సార్వత్రిక ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో తెలంగాణ రాజకీయాలే కాదు.. దేశ రాజకీయాలు కూడా మారిపోతున్నాయి. ఇప్పటి వరకూ ఉప్పూ నిప్పులా ఉన్న బీజేపీ-బీఆర్ఎస్ పార్టీలు మిత్ర పక్షాలుగా మారనున్నాయనే టాక్ బలంగా వినిపిస్తోంది. బీజేపీతో పొత్తు కోసం బీఆర్ఎస్ అడుగులు వేస్తోందని సమాచారం. లోక్సభ ఎన్నికల నేపథ్యంలో కమలం పార్టీతో గులాబీ దళపతి జట్టు కట్టేందుకు సిద్ధమయ్యారట. ఈ పొత్తుల వ్యవహారంపై ఢిల్లీ స్థాయిలో చర్చలు జరుగుతున్నాయట. ఇదే విషయమై పార్టీ నేతలకు కేసీఆర్ ఇప్పటికే ఇండికేషన్ ఇచ్చారట. ఇటీవల జరిగిన పార్టీ కీలక నేతల సమావేశంలోనూ పొత్తుల అంశాన్ని కేసీఆర్ ప్రస్తావించారట.

త్వరలోనే పొత్తుపై క్లారిటీ..

విశ్వసనీయ సమాచారం ప్రకారం.. బీజేపీతో పొత్తు పెట్టుకుంటే ఎలా ఉంటుందా? అని పార్టీ నేతల అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు గులాబీ బాస్. అయితే, పార్టీ నేతలు భిన్నాభిప్రాయాలు వ్యక్తం చేశారట. మైనార్టీ ఓట్లు చేజారిపోతాయని కేసీఆర్ సైతం ఆందోళన వ్యక్తం చేశారని పార్టీ వర్గాల సమాచారం. ఈ క్రమంలోనే.. బీజేపీ-బీఆర్ఎస్ పొత్తుపై అసెంబ్లీ లాబీల్లో జోరుగా చర్చ జరుగుతోంది. బీజేపీతో పొత్తు ఉంటుందేమోనని మెజార్టీ ఎమ్మెల్యేలు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. మరికొద్ది రోజుల్లోనే బీజేపీ-బీఆర్ఎస్ పొత్తుపై క్లారిటీ వచ్చే అవకాశం కనిపిస్తోంది.

ఎస్ & పీ గ్లోబల్ ఇండియా ఆధ్వర్యంలో'ఇండియా రీసెర్చ్ చాప్టర్' ప్రారంభం

S&P Global

హైదరాబాద్, ఫిబ్రవరి 16:ఎస్ డ పీ గ్లోబల్ ఇండియా ఆధ్వర్యంలో గ్రోయింగ్ ఇండియన్ మార్కెట్పై ఎసెన్షియల్ ఇంటెలిజెన్స్ అందించడానికి 'ఇండియా రీసెర్చ్ చాప్టర్' ను ప్రారంభించినట్లు ఇండియా లీడర్షిప్ కౌన్సిల్ (ఎస్ డ పీ గ్లోబల్, క్రిసిల్) హెడ్, ఎస్ డ పీ గ్లోబల్ మార్కెట్ ఇంటెలిజెన్స్ చీఫ్ డేటా ఆఫీసర్ అభిషేక్ తోమర్ తెలిపారు. ఇది ఎస్ డ పీ గ్లోబల్, క్రిసిల్ (ఒక ఎస్ డ పీ గ్లోబల్ కంపెనీ) విభాగాలు, విధుల నుంచి నిపుణులను ఒకచోట చేర్చినట్లు అయిందన్నారు. కొత్తగా ఆవిష్కరించిన ఇండియా రీసెర్చ్ చాప్టర్కు ఎకనామిక్స్, టెక్నాలజీ, జెనరేటివ్ ఏఐ, బ్యాంకింగ్, ఫైనాన్స్, ఆటోమోటివ్, కంట్రీ రిస్క్, క్యాపిటల్ మార్కెట్ తదితర అనేక రకాల థీమ్లను కవర్ చేసే నిపుణుల బృందం మార్గనిర్దేశం చేస్తుందన్నారు. ఇండియా రీసెర్చ్ చాప్టర్ 2030 నాటికి ప్రపంచంలో మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించే దిశగా బలోపేతం చేయడానికి ఉన్న అవకాశాలు, సవాళ్లపై దృష్టి సారించే అంతర్దృష్టులను అభివృద్ధి చేస్తుందన్నారు. గత దశాబ్దంలో భారతదేశం దాని డైనమిక్ ఎకానమి, కోర్తో ప్రపంచ వేదికపై ఒక ముఖ్యమైనదిగా ఉద్భవించిందన్నారు. భారతదేశ పరిశోధనా చాప్టర్ను ప్రారంభించడంతో దానితో వ్యూహాత్మకంగా నిమగ్నమై ఉన్నామన్నారు. మా ఇండియా లీడర్షిప్ కౌన్సిల్ మార్గదర్శకత్వంతో నిరంతర సంభాషణ కోసం ఒక వేదికను సృష్టిస్తున్నామన్నారు. మా గ్లోబల్ నిపుణుల లెన్స్ ద్వారా కస్టమర్లు మార్కెట్లో మార్పులను అంచనా వేయడానికి, భారతదేశ ఆర్థిక భవిష్యత్తును రూపొందించే అవకాశాలను ఉపయోగించుకునేందుకు వీలు కల్పిస్తామని తెలిపారు. ఎస్ డ పీ గ్లోబల్ రీసెర్చ్ కౌన్సిల్ సభ్యుడు ఎగ్జిక్యూటివ్ స్పాన్సర్షిప్తో ఎస్ డ పీ గ్లోబల్ కమోడిటీ ఇన్సైట్స్, ఎనర్జీ ట్రాన్సిషన్స్, క్లీన్ టెక్ కన్సల్టింగ్, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్, గౌరీ జౌహర్, ఎస్ డ పీ గ్లోబల్ మార్కెట్ ఇంటెలిజెన్స్, ఆసియా - పసిఫిక్ కంట్రీ రిస్క్ హెడ్ దీపా కుమార్ నేతృత్వంలో ఇండియా రీసెర్చ్ చాప్టర్కు నాయకత్వం వహిస్తారన్నారు. అతుల్ ఆర్య, చీఫ్ ఎనర్జీ స్ట్రాటజిస్ట్, ఎస్ డ పీ గ్లోబల్ కమోడిటీ ఇన్సైట్స్ ఇటీవలి ఎస్ డ పీ గ్లోబల్ పబ్లికేషన్, 'లుక్ ఫార్వర్డ్: ఇండియాస్ మూమెంట్'ను రూపొందించడంలో కీలకపాత్ర పోషించారని తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ డ పీ గ్లోబల్ కమోడిటీ ఇన్సైట్స్లో చీఫ్ ఎనర్జీ స్ట్రాటజిస్ట్, ఎస్ డ పీ గ్లోబల్ రీసెర్చ్ కౌన్సిల్ సభ్యుడు అతుల్ ఆర్య మాట్లాడుతూ ప్రపంచంలో అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ప్రధాన ఆర్థిక వ్యవస్థగా భారతదేశం ఉందన్నారు. ప్రపంచ ఆర్థిక వ్యవస్థ, సాంకేతికత, భౌగోళిక రాజకీయ ప్రకృతి దృశ్యంలో కీలక పాత్ర పోషిస్తోందని తెలిపారు. మన భారతదేశ పరిశోధన అధ్యాయం అనేది భారత ఆర్థిక వ్యవస్థ, దాని విభిన్న రంగాలు, పరిశ్రమల సంక్లిష్టతలు, చైతన్యంపై లోతైన, సమయానుకూల అంతర్దృష్టులు, ఆలోచనా నాయకత్వాన్ని అందించడానికి ఉద్దేశించిన ఒక వ్యూహాత్మక చొరవ అన్నారు. మా విశ్లేషకుల విస్తృతమైన రంగాలు, భౌగోళిక నైపుణ్యాన్ని పెంచడం. అభివృద్ధి చెందుతున్న కొత్త ప్రపంచ క్రమంలో భారతదేశం వధాన్ని ప్రకాశవంతం చేసే సమగ్రమైన, స్థిరమైన, అంతర్దృష్టితో కూడిన కవరేజీని అందించడానికి కట్టుబడి ఉన్నామని తెలిపారు.

స్టేట్‌మెంట్ పీస్‌లతో మిళితమైన అధునాతన స్టైల్ : మెన్ ఆఫ్ ప్లాటినమ్ యొక్క 2024 లుక్‌బుక్

హైదరాబాద్, ఫిబ్రవరి 16:ఆఫీస్ లకు తిరిగి రావడమనేది సామాజిక సమావేశాల పునరుద్ధరణతో సమానంగా ఉంటుంది కాబట్టి, పురుషులు తమ శైలిని పెంచుకోవడానికి మరియు తమదైన శాశ్వతమైన ముద్ర వేయడానికి ఇంతకంటే మంచి సమయం మరొకటి లేదు. ఇది సంవత్సరంలో మొదటి సెలవులైనా, కార్పొరేట్ ఈవెంట్ అయినా లేదా స్నేహితులు మరియు కుటుంబ సభ్యులతో సమావేశమైనా, ఈ కొత్త ట్రెండ్‌లు మీ రూపాన్ని మరింత మెరుగుపరుస్తాయని వాగ్దానం చేస్తాయి. ప్లాటినమ్ జ్యువెలరీ యొక్క ఆకర్షణ , అధునాతనతకు గుర్తుగా, 2024 పురుషుల ఆభరణాల ట్రెండ్‌తో మిళితమై , తక్షణమే మిమ్మల్ని ప్రత్యేకంగా నిలపటం మాత్రమే కాదు , మీదైన ప్రపంచం లో మిమ్మల్ని ఉంచుతుంది. ఈ కొత్త సంవత్సరం, మీ ఆభరణాలు వృత్తిపరమైన మరియు వ్యక్తిగత రంగాలలో మిమ్మల్ని వేరుగా ఉంచే ముగింపుని ఇవ్వనివ్వండి.మెన్ ఆఫ్ ప్లాటినం నుండి వచ్చిన తాజా కలెక్షన్ పురుషుల ఆభరణాలలో ప్రపంచ పోకడల నుండి ప్రేరణ పొందిన నెక్‌వేర్, రిస్ట్‌వేర్ మరియు ఉంగరంలలో వివిధ రకాల ఆభరణాలను అందిస్తుంది. 95% స్వచ్ఛమైన మరియు అరుదైన ప్లాటినం నుండి ఈ ఆభరణాలు రూపొందించబడినవి, ప్రతి డిజైన్‌ను వివిధ రకాల దుస్తులతో జత చేయవచ్చు మరియు అనేక మార్గాల్లో స్టైల్ చేయవచ్చు.ఈ ట్రెండ్‌లపై పిజిఐ ఇండియా బిజినెస్ డైరెక్టర్ పల్లవి శర్మ మాట్లాడుతూ... "2024లో, పురుషుల ఆభరణాల పోకడల ప్రకృతి దృశ్యం సాంప్రదాయ హద్దులు దాటి పరిణామం చెందుతోంది, సాధారణ వివాహ బ్యాండ్ లేదా గడియారం యొక్క పరిమితులకు మించి విస్తరించింది. పురుషులు ఆభరణాలతో సరదాగా ప్రయోగాలు చేస్తుండటంతో, వ్యక్తిత్వాన్ని స్వీకరించే బహుముఖ పీస్ ల వైపు మేము శక్తివంతమైన పరివర్తనను చూస్తున్నాము. ఫ్లెక్సీ లేదా సెమి-ఫ్లెక్సీ డిజైన్‌లను కలిగి ఉన్న ఎక్లెక్టిక్ స్టాకర్ కలెక్షన్ ఇది. ఈ ట్రెండ్ గుండ్రని మణికట్టు రూపాల వైపు డైనమిక్ మార్పును హైలైట్ చేస్తుంది, ఒకే సిగ్నెట్ ఆకర్షణతో ఇది అలంకరించబడింది. ఈ సంవత్సరం మినిమలిజం మరియు అప్రయత్నమైన గాంభీర్యం యొక్క శ్రావ్యమైన సమ్మేళన వేడుక, సమకాలీన పురుషత్వం యొక్క విభిన్న వ్యక్తీకరణలతో ప్రతిధ్వనించే అలంకారాలకు దారితీసింది.." అని అన్నారు ఈ ట్రెండ్‌లను బుక్‌మార్క్ చేయండి మరియు 2024లో మీ ఆభరణాల కలెక్షన్ కు జోడించడానికి తప్పనిసరిగా ఉండాల్సిన పీస్ లను కలిగి ఉంది :మీదైన వైవిధ్యతను మరింత ముందుకు తీసుకువెళ్లే వ్యక్తిత్వంతో కూడిన ఆభరణాలు 2024లో, ధైర్యం మరియు అధునాతనంగా ఉండటానికి మీకు అవకాశం ఉంది. ఎవరో, ఏదో అంటారనే భయం లేకుండా ప్రయోగాలు చేయడానికి అవకాశం ఉంది. సాధారణంగా మ్యాన్లీ వోటిఫ్ ల యొక్క పరిమితం చేయబడిన పూల్ మరింత సాధారణ మూలాంశాలు మరియు నమూనాలను చేర్చడానికి విస్తరిస్తుంది. మీరు స్టేట్‌మెంట్ రింగ్‌తో బోల్డ్ స్టేట్‌మెంట్‌ని సృష్టించాలనుకున్నా లేదా ప్లాటినంతో మినిమలిస్టిక్ వైబ్‌ని సృష్టించాలనుకున్నా, 2024 సంవత్సరం మీ ప్రధాన వ్యక్తిత్వాన్ని ప్రదర్శించడమే కాకుండా ఆ రోజు మూడ్‌తో సరదాగా ఉంటుంది! మెన్ ఆఫ్ ప్లాటినం యొక్క తాజా కలెక్షన్ సంక్లిష్టమైన డిజైన్‌లు, కోతలు మరియు అలంకారాలను కలిగి ఉన్న విభిన్నమైన ఆభరణాలను అందిస్తుంది. గ్లోబల్ ట్